Published from Kakinada

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో

సింహ వాహనంపై యోగ నారాయణ స్వామిగాశ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు


కాకినాడ KAKINADA

సంపుటి:01 | సంచిక:137 | మంగళవారం | జూన్ 10, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.137 | Tuesday | 10 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# 'స్వర్ణాంధ్ర -2047' విజన్ అమలుకు మరింత ఊతం



## ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు

**జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల ఏర్పాటు కొత్త చరిత్ర**
**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**26 జిల్లా, 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని...ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని ముఖ్యమంత్రి అన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని... ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సూచించారు. సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులతో విజన్ అమలుపై చర్చించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఎమ్మెల్యే అధ్యక్షుడిగా యాక్షన్ ప్లాన్ యూనిట్'నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, మున్సిపాలిటీ / నగర పంచాయతీ ఛైర్మన్, ఆర్డీఓ/సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారు.

మిగతా 2లో

**ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

సిలికాన్ వ్యాలీలా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలి

ఈనెల 30న క్వాంటమ్ మిషన్‌పై విజయవాడలో వర్క్ షాప్

క్వాంటమ్ మిషన్‌పై ఐటీ రంగ నిపుణులతో సిఎం చంద్రబాబు సమీక్ష

2

క్వాంటమ్ వాలీ ఎకోసిస్టం ఏర్పాటుపై అభిప్రాయాల సేకరణ




# విలువలతో కూడిన జర్నలిజం ఉండాలి.. దీనిపై చర్చ జరగాలి

**ఆలపాటి సురేష్ కుమార్, ఛైర్మన్, సి. రాఘవాచారి మీడియా అకాడమి**


ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

దేశంలో, రాష్ట్రంలో విలువలతో కూడిని జర్నలిజాన్ని ప్రోత్సహించాలని సి. రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలిపారు. మొఘల్ రాజ పురంలోని సి. రాఘవాచారి మీడియా అకాడమి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ మీడియాలో నైతిక విలువలు చాలా ముఖ్యమని ఎవరికి వారు ఆ విలువలను పాటిస్తే సమస్యలు రావన్నారు. కొందరు అనైతిక జర్నలిజాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. శుక్రవారం మీడియా చానెల్ చర్చాగోష్టిలో కృష్ణంరాజు పాల్గొంటూ చేసిన వ్యాఖ్యలు సందర్భోచితం కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని దేవతల రాజధాని అన్న మాటలను కృష్ణం రాజు కించపరుస్తూ మాట్లాడారన్నారు. అమరావతిని వేశ్యల రాజధాని అని మాట్లాడం సమంజసం కాదన్నారు. సంబంధిత ఛానల్ డిబేట్‌లో రాజధాని మహిళలను కించ పరుస్తూ మాట్లాడం సమంజసం కాదన్నారు.

మిగతా 2లో

# జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

**అమరావతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్**
**హైదరాబాద్‌లోని నివాసంలో అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు**
**సాక్షి టీవీ చర్చలో వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఫిర్యాదులు**
**కొమ్మినేని, కృష్ణం రాజు, సాక్షి యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఐటీ చట్టాల కింద కేసులు**
**మరో జర్నలిస్ట్ కృష్ణం రాజు కోసం ప్రత్యేక బృందాల గాలింపు**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు హైదరాబాద్‌లో అరెస్ట్ అయ్యారు. జర్నలిస్టు కాలనీలోని ఆయన ఇంట్లో ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. కొమ్మినేని శ్రీనివాసరావుపై గుంటూరు జిల్లా తుళ్లూరు పీఎస్‌లో కేసు నమోదైంది. కొన్ని రోజుల క్రితం సాక్షి ఛానల్‌లో ప్రసారమైన ఒక చర్చా కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణం రాజు అమరావతిని ఉద్దేశించి, "అమరావతి దేవతల రాజధాని కాదు, వేశ్యల రాజధాని" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దుమారం రేపాయి. ఈ చర్చా కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణం రాజు వ్యాఖ్యలను సమర్థించేలా మాట్లాడారని అమరావతి ప్రాంత మహిళలు ఆరోపించారు.ఈ వ్యాఖ్యలపై మహిళా సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాయి. పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా దాఖలయ్యాయి. ముఖ్యంగా, అమరావతి రాజధాని ప్రాంత మహిళలు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టులు కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, తాడికొండ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష కూడా ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు, సాక్షి ఛానల్‌లో ప్రసారమైన సదరు డిబేట్ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, ఆదివారం సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

మిగతా 2లో

# రోడ్లకు మహర్దశ

**సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష - ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్క రించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. సోమవారం సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి... ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 8,744 కి.మీ వరకు రహదారులు ఉండగా... వీటిలో 4,406 కి.మీ మేర ఎన్‌హెచ్‌ఏఐ రహదా రులు, పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కి.మీ. రహదారులు, అలాగే ఎన్‌హె చ్(ఆర్ అండ్ బి) కింద 3,697 కి.మీ. రహదా రులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రం లో ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3,483 కి.మీ వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నారు. వీటిలో ఎన్‌హెచ్ ఏఐ కింద 1,392 కి.మీ. రహదారులు,

మిగతా 2లో

# నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి!

**ఇప్పటీ కొందరు అధికారుల్లో మార్పులేదు, ఇకపై ఊరుకోను**
**ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదు**
**సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం**
**పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్**



ప్రజాభూమిప్రతినిధి,పార్వతీపురం:

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం. కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పార్వతీ పురం సమీపంలోని చినబొండపల్లిలో టిడిపి ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ.... పొలిట్ బ్యూరోలో సంస్కరణ తేవాలంటేనే అందరినీ ఒప్పించడానికి 3నెలల సమయం పడు తోంది. మహానాడు విధానం మార్చడానికి ఎంతో కష్టపడాల్సి వచ్చింది. పట్టుదలతో చేసిన కడప మహానాడు సక్సెస్ మీరంతా చూశారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రత్యేకమైన పరిస్థితులను గమనించాను. గతంలో నియోజకవర్గంలో వైసిపివాళ్లు మన ఫ్లెక్సీలు చించారు, ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విష యాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా.

మిగతా 2లో

ప్రజాభూమి

## నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి!

మొదటిపేజీ తరువాయి

ఆరుశాసనాలు నరనరాన ఎక్కించాలియువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ – పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి. కార్యకర్తల ఆకాంక్షలమేరకు నేతలు పనిచేయాలిఈ రోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వారితో జన్మ విరోధమే !



తనకు క్యాన్సర్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని కుమార్తె క్రాంతి అల్లుడు వారి కుటుంబం మీద మాజీ మంత్రి వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం రెడ్డి నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఆయన కిర్లంపూడిలోని తన ఇంట్లో తెలుగు ప్రజలకు ఒక బహిరంగ లేఖ రాసి విడుదల చేశారు. ఆ లేఖలో ఆయన అనేక సంచలన వ్యాఖ్యలు చేసారు. తన కుమార్తెతో ఏడాదిగా మాటా మంతీ లేదని ఆయన స్పష్టం చేశారు.ఇక ఈ జన్మలో వారితో కలిసేది లేదని కుండబద్ధలు కొట్టారు. తన చిన్న కుమారుడు గిరి రాజకీయ ఎదుగుదలను చూడలేకనే కుమార్తె సహా ఆ కుటుంబం వారు తమ మీద అసూయతో విమర్శలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ముద్రగడ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు తాను ఆరోగ్యంగా ఉండడానికి కుమారుడు గిరి కారణం అన్నారు.తన కుమారుడికీ తనకు మధ్య చిచ్చు పెడితే తాను కుమార్తె ఇంటికి వెళ్తానన్నది వారి ఆలోచన అని ఆయన అంటూ అది ఈ జన్మలో జరగదని ముద్రగడ స్పష్టం చేశారు. తమ కుటుంబానికి కుమార్తె కుటుంబానికి చాలా కాలంగా విభేదాలు ఉన్నాయని ఆయన చెప్పడం విశేషం.

ఇక ఏడాది కాలంగా చూస్తే రాకపోకలు అన్నీ కూడా పూర్తిగా బంద్ అయ్యాయని అన్నారు. నేను వారి జోలికి అసలు పోవడం లేదు కానీ వారే మమ్మల్ని రెచ్చగొడుతున్నారు, ఒక కుటుంబం మీద మరో కుటుంబం దాడి చేస్తోందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఆఖరుకు ఇది ఎంతదాకా వచ్చింది అంటే తనకు క్యాన్సర్ వచ్చిందని తన చిన్న కుమారుడు గిరి ఎంతమాత్రం తనను పట్టించుకోవడం లేదని ఆయన మామగారు అంతా కలసి తనను బంధించారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని కుమార్తె మీద మండిపడ్డారు. మీ అడుగులకు మడుగులు ఒత్తుతాను అనుకుంటున్నారేమో అది ఎన్ని జన్మలు ఎత్తినా జరిగే పని కాదని ముద్రగడ తమ కుమార్తె కుటుంబానికి స్పష్టం చేశారు. గతంలో తన భార్యకు అనారోగ్యం వచ్చినపుడు హైదరాబాద్ లో ఆపరేషన్ చేసుకుని కుమార్తె ఇంటికి వెళ్తే ఇంటి నుంచి బయటకు పంపించిన సంగతి మీరు మరచి పోయారా అని కుమార్తె కుటుంబన్ని ముద్రగడ ప్రశ్నించారు. ఇపుడు మీ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఆయన అన్నారు.ఇక తనకు వయసు రిత్యా వచ్చే సమస్యలు తప్ప మరేమీ లేవని ముద్రగడ పేర్కొన్నారు. తాను ప్రతీ రోజూ పార్టీ కార్యక్రమాలకు హాజరవు తున్నాను అని ఆయన గుర్తు చేశారు. తన కోసం వచ్చిన అభిమానులకు ప్రజలను కలుస్తున్నాను అని ముద్రగడ చెప్పారు. ఇక తనను బంధించడం హింసించాలనుకో వడం ఎవరి తరం కానే కాదని ఆయన చెప్పారు.

తన మీద తుని దహనం కేసులను తిరగతోడకుండా ఆపించిన ఘనత తమదేనని కుమార్తె ఆమె కుటుంబం వారు చెప్పుకోవడం పట్ల ముద్రగడ ఎద్దేవా చేశారు. మీకు దమ్ముంటే కాపులను బీసీలలో చేర్పించి అపుడు మాట్లాడాలని ఆయన సవాల్ చేసారు.

చంద్రబాబు వద్ద నిజంగా పలుకుబడి ఉంటే సూపర్ సిక్స్ హామీలను నెరవే ర్చాలని కూడా ఆయన సెటైర్లు వేశారు. కుమార్తె ఆమె కుటుంబానికే అంత రాజకీయ హవా ఉంటే చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ల పరిస్థితి ఏమిటని ముద్రగడ ప్రశ్నించారు. చీప్ పబ్లిసిటీ కోసం తన కుమార్తె ఆమె కుటుంబం పాకులాడు తోంది అని ముద్రగడ ఫైర్ అయ్యారు.

# ‘స్వర్ణాంధ్ర -2047’ విజన్ అమలుకు మరింత ఊతం

మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రతీ నియోజకవర్గంలో ఇందుకోసం కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కార్యాలయాలు... నియోజకవర్గ ఎమ్మెల్యే-1, జిల్లా నోడల్ ఆఫీసర్–1, అకడెమిషియన్–1, యువ ప్రొఫెషనల్–1, విజన్ స్టాఫ్ (GSWS)–5... ఇలా 9 మంది టీమ్‌తో పనిచేస్తారు.’ అని సీఎం అన్నారు.

వచ్చే 2 ఏళ్లలో 3వ ఆర్థికవ్యవస్థగా భారత్‘అధికారం వచ్చిన ఏడాదిలోపే విజన్ రూపొందించుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు అయ్యే నాటికి ప్రధాని నరేంద్ర మోదీ ‘వికసిత్ భారత్-2047’ తీసుకువస్తే, దానికి అనుబంధంగా రాష్ట్రంలో ‘స్వర్ణాంధ్ర-2047’ విజన్ రూపొందించుకున్నాం. మనం ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇటీవల చేరుకుంది. వచ్చే రెండేళ్లలో 3వ స్థానం చేరుకుంటాం. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులు ఆర్జిస్తున్నారు. అందులో 30 శాతంపైనే తెలుగువారు ఉన్నారు. ఇది కొనసాగించి, మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాల్సి ఉంది.’ అని ముఖ్యమంత్రి చెప్పారు.

10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047‘పేదరికం లేని సమా జం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ నిర్దేశించుకున్నాం.’ అని ముఖ్యమంత్రి చెప్పారు. అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి‘వాట్సప్ గవర్నన్స్ ద్వారా 400కి పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. వచ్చే 2 నెలల్లో మొత్తం ప్రభుత్వ సేవల్ని మన మిత్రతో పొందవచ్చు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, సచివాలయ స్థాయిల్లో విజన్ అమలు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ‘హెల్తీ, వెల్తీ, హ్యాపీ’ రాష్ట్రంగా ఉండాలనేది మన అంతిమ లక్ష్యం. రాష్ట్రంతో పాటు 26 జిల్లాలకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు సిద్ధం చేశాం. విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షణ, అమలుకు ప్లానింగ్ విభాగం, జీఏడీ, ఐటీఈ &సీ, ఆర్టీజీఎస్, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, ఫైనాన్స్, ఐ&పీఆర్, సీఎంఓ కలిసి పనిచేస్తున్నాయి. 26 జిల్లాలకు గాను 5 ఏళ్ల రోడ్‌మ్యాప్ రూపొందించాం. లక్ష్యాలను సాధించడం కోసం యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర విజన్-2047తో పాటు ఈ నాలుగేళ్లలో ఏమి చేస్తాం అనేది ప్లాన్ చేసుకోవాలి. అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం. ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు, అలాగే అమరావతిలో రతన్ టాటా హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. సేవల రంగంపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం. ఆదాయం పెరిగితే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలం. టెక్నాలజీని అనుసం ధానం చేస్తున్నాం.

మానవతా దృక్పధంతో పరిపాలన సాగాలి. తల్లికి వందనం ఈ నెలలో ప్రారంభిస్తున్నాం. ఆగస్ట్ 15న ఫ్రీ బస్ ఇస్తాం. దీపం పథకంలో భాగంగా ఇక నుంచి అకౌంట్‌కు నేరుగా డబ్బు జమచేస్తాం. రాష్ట్రం పునర్నిర్మాస్తామని మాట ఇచ్చాం. జీరోపావర్టీ-పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాలను... మార్గదర్శులు దత్తత తీసుకునేలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో రిఫరల్ విధానం తీసుకొచ్చి ఎక్కువ మంది మార్గదర్శులను పరిచయం చేసే అధికారులను అవార్డులు ఇస్తాం.ప్రధానంగా 10 రంగాల అభివృద్ధి‘1.వ్యవసాయం, 2.పాడి, మత్స్య & హార్టికల్చర్ రంగాలు, 3.పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్, 4.సేవల రంగం & ఐటి, 5.ఆరోగ్యం, వైద్య సౌకర్యాలు, 6.విద్య & నైపుణ్య అభివృద్ధి, 7.పర్యావరణం & సహజ వనరుల పరిరక్షణ, 8.మౌలిక వసతులు – రోడ్లు, నీటి పథకాలు, ఇల్లు, 9. పట్టణాభివృద్ధి & గ్రామాభివృద్ధి, 10.పాలన సామర్థ్యం, డిజిటల్ గవర్నెన్స్...ఇలా 10 రంగాలను ప్రధానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు. డయాఫ్రమ్ కాపాడకపోవడం వల్లే పోలవరం ఆలస్యం‘గత ప్రభుత్వంలో డయాఫ్రమ్ వాల్ పరిరక్షించి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది. అయినా 2027 కల్లా పూర్తిచేస్తాం.

అమరావతిని 2028 నాటికి నిర్మిస్తాం. విశాఖను ముంబైలా తీర్చిదిద్దేలా ప్రయత్నిస్తున్నాం. 2026కి భోగాపురం విమానాశ్రయం సాకారం అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం, విశాఖ-విజయవాడలో మెట్రోరైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం. ఏడాదిలోనే ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చాం‘ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అన్ని వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. గత ప్రభుత్వం 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో తిరిగి 78 ప్రాజెక్టులను పునరుద్ధరించాం. పరిశ్రమలు పెట్టాలంటే భయపడ్డారు...పెట్టుబడిదారుల్లో ధైర్యం నింపుతున్నాం.

సమస్యలు ఉన్నా ప్రజలకు ఏడాదిలోనే ఒక నమ్మకాన్ని ఇచ్చాం. కేంద్ర సాయాన్ని తీసుకుంటున్నాం. మరింత కష్టపడాల్సి ఉంది. మనకున్న నిధులన్నీ సమీకరించి సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. 15 శాతం వృద్ధి సాధించాలి. దీనికి నిర్దిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తాం.’ రామ్మోహన్ నాయుడును అభినందించిన సీఎంవిజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు... జీరో పావర్టీ పీ4 కార్యక్రమం కింద 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రికి తెలిపారు.

రామ్మోహన్ నాయుడుని అభినందించిన ముఖ్యమంత్రి... మిగిలిన ప్రజాప్రతినిధులు కూడా దత్తత తీసుకుని మార్గదర్శి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సిలికాన్ వ్యాలీలా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐకి ఏపి స్టేట్ క్వాంటమ్ మిషన్ దారి చూపాలని సిఎం అన్నారు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌పై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ రంగ నిపుణులతో సమీక్ష చేశారు. అమరావతిలో క్వాంటమ్ వాలీ ఎకో సిస్టం ఏర్పాటుపై అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ నెల 30న క్వాంటమ్ మిషన్‌పై రాజధానిలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్వాంటమ్ వ్యాలీ నిర్మాణం నుంచి ప్రతి అంశంపై అత్యంత శద్ధ తీసుకోవాలని, ఐకానిక్‌గా బిల్డింగ్ నిర్మాణం జరగాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ అంటే నాడు నిర్మించిన బిల్డింగ్ ఎలా ఐకానిక్‌గా నిలిచిందో... అమరావతిలో నిర్మించే క్వాంటమ్ వ్యాలీ అలా ప్రత్యేకంగా నిలవాలని సిఎం అన్నారు.

రెండు దశల్లో మిషన్... రూ.4,000 కోట్ల వ్యయం : సమీక్షలో అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ అజెండాను, కార్యాచరణను వివరించారు. క్వాంటమ్ ఇన్నోవేషన్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలపడం, జాతీయ క్వాంటమ్ మిషన్‌లో భాగస్వామ్యం కావడం, నాలెడ్జ్ ఎకానమీని బలోపేతం చేయడం... ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్ విజన్. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సింగ్-మెట్రాలజీ, క్వాంటమ్ మెటీరియల్స్-డివైజ్‌లపై ప్రధానంగా దృష్టి పెడతారు.

క్వాంటమ్ మిషన్‌కు ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తారు. ఇంకా ఐటీ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఐటీ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, మిషన్ డైరెక్టర్, నిపుణుల కమిటీ మిషన్‌లో భాగస్వామిగా ఉంటారు. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌ను రెండు దశలుగా పూర్తి చేయనున్నారు. 2025-27 మొదటి దశగా, 2027-2030 రెండవ దశగా చేపడతారు. మొదటి దశలో మౌలికవసతుల కల్పన, ఎడ్యుకేషన్-రీసెర్చ్, పైలెట్ ప్రోగ్రాంలు...రెండవ దశలో గ్లోబల్ లీడర్‌షిప్‌గా ఏపీ ఎదగడం, వాణిజ్యం, ఎగుమతి సామర్థ్యం పెంపొందిచుకోవడం వంటి అంశాలు ప్రధానంగా ఉంటాయి. ఈ మిషన్‌కు వచ్చే 5 ఏళ్లలో రూ.4,000 కోట్లు ఖర్చు కానుందని అధికారులు అంచనా వేశారు. క్వాంటమ్ ఆధారిత పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నెలకొల్పడంలో ఏపీ పైలెట్ రాష్ట్రంగా వ్యవహరిస్తోంది. త్వరలోనే ఈ క్వాంటమ్ మిషన్ కోసం డైరెక్టర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ స్టేట్ క్వాంటమ్ మిషన్‌కు ఐబీఎం సారధ్యం వహిస్తుంది. ఈ నెలలో జరిగే క్వాంటమ్ మిషన్ వర్క్‌షాపునకు ఐటీ, ఫార్మా, ఆగ్రో, హెల్త్, యూనివర్సిటీలు, కాలేజీలు, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు, ఇన్నోవేటర్లను ఆహ్వానించనున్నారు

## విలువలతో కూడిన జర్నలిజం ఉండాలి.. దీనిపై చర్చ జరగాలి

మొదటిపేజీ తరువాయి



అసలు టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలో వచ్చిన వార్తలో కొన్ని రాష్ట్రాల్లో సెక్స్ వర్కర్స్ ఎక్కువన్న వార్త వచ్చింది కాని అమరావతి పేరు లేదన్నారు. జర్నలిజంలో సందర్భం చాలా ముఖ్యమైందని, సందర్భం లేకుండా మాట్లాడారంటే ముందస్తు పథకంలో భాగంగా ఈ వ్యవహారం నడిచినట్లు అర్ధమౌతుం దన్నారు. ఆ ప్రాంత వాసులకు కోపం వచ్చిన సందర్భంగా సమస్య తీవ్రమైందన్నారు. ఎవరు రాజకీయాలు జోడించాలో తెలుసుకోవాల్సిన పరిస్థితి పౌర సమాజంపై ఉందన్నారు.

చర్చ నిర్వహించిన వ్యక్తి చానెల్ మేనేజ్ మెంట్ కు క్షమాపణలు చెపుతామంటున్నారు.. ఆ మీడియాని నడుపుతున్న వాళ్లు ఓ రాజకీయ పార్టీని కూడా నడుపుతున్నారని, వారు పౌర సమాజానికి వ్యతిరేకంగా ఉంటారన్నారు. రాజకీయ పార్టీని నడిపే వ్యక్తులు మీడియాని నడిపితే, అందులో పనిచేసే ఉద్యోగులు ఆ వ్యక్తుల కోసం పనిచేస్తారు కాని, సమాజం కోసం పనిచేయరన్నారు. అందుకే పరిస్థితులు ఇలా ఉన్నాయని, అది సమాజానికి నష్టమన్నారు. సమాజానికి మేలు చేసే మీడియా ప్రజలకు కావాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజా హితంగా మీడియా ఏవిధంగా ఉండాలో, ఏవిధంగా ఉండకూడదో తెలిపే లా చర్చ ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు నడిపే మీడియాపై చర్చ జరగాలని, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో చర్చలు జరిపితేనే మంచీ, చెడులకు తేడా తెలుస్తుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో మీడియా అకాడమీ దీనికి వేదికగా ఉంటుందన్నారు. ఆ చర్చలను లాజికల్ గా ఒక ముగింపుకు తీసుకెళదామన్నారు. జరిగిన డిబేట్ ను ఇంటర్నెట్ నుంచి డిలీట్ చేయాలని, తీసివేసినట్లు ఒక ప్రకటన ఇవ్వాలని ఆ మీడియా యాజమాన్యానికి తెలియజేస్తున్నానన్నారు. రాజకీయ పార్టీలు నడుపుతూ అదే చేతితో మీడియా నడిపే వారి నుంచి నిజాయితీ ఆశించలేమన్నారు. ఆ మీడియా యజమాని ప్రయోజనాల కోసం పనిచేస్తుంది కానీ ప్రజా ప్రయోజనాల కోసం కాదన్నారు. ఇతర మీడియా సంస్థలనూ, ఇలాంటి రాజకీయ కుటుంబాలు నడిపే మీడియా సంస్థలనూ ఒకే గాటన కట్టడం కుదరదన్నారు. యజమాని తిరిగి అధికారంలోకి రావడం లక్ష్యంగా వార్తలు ఇచ్చే మీడియా ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగానే వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి అనైతిక జర్నలిజాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఉందని చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ తెలియజేశారు.

## జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

జర్నలిస్ట్ కృష్ణం రాజును ఏ1గా, కొమ్మినేని శ్రీనివాసరావును ఏ2గా, సాక్షి ఛానల్ యాజమాన్యాన్ని ఏ3గా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఐటీ చట్టం కింద నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిసింది.ఈ క్రమంలో, కేసు తీవ్రత దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రత్యేక పోలీస్ బృందాలు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం ఆయన్ను విజయవాడకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి, ఆ తర్వాత గుంటూరు లేదా మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.ఇదే కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో జర్నలిస్ట్ కృష్ణం రాజు కోసం పోలీసులు గాలిస్తున్నారు. విజయవాడలోని ఆయన ఇంటికి తాళం వేసి ఉండటంతో, ఆయన హైదరాబాద్‌లో తలదాచుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో, విజయవాడ మరియు తుళ్లూరు నుంచి ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లాయి. సోమవారం సాయంత్రంలోగా కృష్ణం రాజును కూడా అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

## రోడ్లకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి

2,091 కి.మీ ఎంవోఆర్‌టీహెచ్ రహదారులు ఉన్నాయి. ఇందులో ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.గుంతలు లేని రహదారులు కోసం గత ఏడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయి అని తెలుస్తోంది. 19,475 కి.మీ. మేర రహదారుల్లో గుంతలన్ని పూడ్చి.. మరమ్మతులయ్యాయి. మిగిలిన రహదారుల మరమ్మతులు జూలై 31 నాటికి పూర్తికానున్నాయి.

నూరుశాతం అక్షరాస్యతకు మిషన్ అ..ఆ..!

‘లిటరసీ రేటుపై ఇటీవల వచ్చిన రిపోర్టు చూసి ఆశ్చర్యపోయా. ఎపి దేశంలో అత్యంత దిగువన ఉంది. రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా మిషన్ అక్షర ఆంధ్రను ప్రకటించాం. మంచివిధానాలతో విద్యారంగాన్ని ముందుకు తీసుకెళతాం. భారత్ శాంతియుత దేశం. పెహల్గావ్ మారణాకాండకు సమాధానంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని ముష్కరులకు సరైన గుణపాఠం చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో మురళీనాయక్ ను కోల్పోయాం. ఆయన తల్లిదండ్రులకు ఒకేఒక బిడ్డ. ఏదైనా జరిగితే భారత్ నా వెనుక నిలుస్తుందని చెప్పిన ధీరోదాత్తుడు మురళీనాయక్. అటువంటి జవాన్లు బార్డర్ లో మనకోసం నిలబడుతున్నారు వారికి అండగా మనం నిలబడాలి. ప్రధాని ఏ పిలుపునిచ్చినా దేశభక్తిని చాటాలి, ఇప్పటివరకు 25ఉగ్రదాడులు జరగ్గా, తొలిసారి మోడీజీ నేతృత్వంలో సరైన గుణపాఠం చెప్పాం, వందే మాతరం అంటూ లోకేష్ విద్యార్థులతో కలసి నినదించారు.

## థీమ్ యోగా అందరికీ ఆనందమేగా..

### - 20వ రోజు యోగాంధ్రలో విజయవంతంగా టీచర్స్ థీమ్ యోగా

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయి. సోమవారం 20వ రోజు యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో టీచర్స్ థీమ్ యోగా జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు యోగాసనాల అభ్యసన ఉపయోగపడుతుందన్నారు. ఈ వర్గం ఆ వర్గం అని కాకుండా సమాజంలోని ప్రతిఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే మీడియా, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, క్రీడాకారులు, మాజీ సైనికులు తదితరులతో ప్రత్యేకంగా యోగాసనాల కార్యక్రమాలు నిర్వహించామని, ఇందులో భాగంగా సోమవారం టీచర్లతో థీమ్ యోగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ రోజులో కొంత సమయాన్ని యోగా, ధ్యానానికి కేటాయించి సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలకు విశేష స్పందన వస్తోందని.. ప్రజలు కూడా ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఒత్తిడి రహిత జీవితానికి చేరువ కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ కె.ధనలక్ష్మి, కట్టుబడిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు టి.రాజేశ్వరి, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ ఉపాధ్యాయురాలు ఎం.మాధవి, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. కొల్లేటి రమేష్, నగరపాలక సంస్థ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూర్పు లక్ష్మీ పురం గ్రామములో యోగాంధ్ర ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలంతూర్పు లక్ష్మీ పురం గ్రామములో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో భాగంగా మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణ ఆదేశాల మేరకు గ్రామపంచాయితీ లో యోగా పై అవగాహన ర్యాలీచేపట్టారు.గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి సత్య రాణి నాగభార్గవి, ఆధ్వర్యంలో ఈ ర్యాలీ గ్రామ వీధుల్లో చేపట్టారు. యోగ ద్వారా మానసిక ఉత్తేజం,ఏకాగ్రతపై పట్టు, పలు ఆరోగ్య దాయక అవసరాలకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా కొంత సమయం కేటాయించి యోగ చేయటం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు.ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఉప సర్పంచ్ బూరెల అప్పారావు, వార్డు సభ్యులు, కూటమి నాయకులు, గ్రామ వివిధ శాఖల అధికారులు, ఆశా వర్కర్స్,అంగన్వాడీ సిబ్బంది,వెలుగు సిబ్బంది, గ్రామ ప్రజలు,యువత పాల్గొన్నారు.

## రహదారి ఇరువైపులా మొక్కలు నాటించిన సర్పంచ్ నాగిరెడ్డి


ప్రజాభూమి,రామచంద్రపురం.



వికసిత భారత్-స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణ,స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల ప్రొక్లైనర్ తో చెత్తను తొలగించి మొక్కలను నాటారు.గ్రామంలో చెత్తను రోడ్ ప్రక్కన వెయ్యొద్దని,తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి విడివిడిగా క్లాప్ మిత్రలకు అందించవలసిందిగా గ్రామస్తులను సర్పంచ్ ఈసందర్భంగా కోరారు.బిజెపి నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, శివాలయం అర్చకులు ఉండి సుబ్బారాయుడు,హసన్ బాద జనసేన నాయకులు జెడ్పీపి హై స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాన మల్లిబాబు,హసన్ బాద టీడీపీ నాయకులు తిరగటి సత్యనారాయణ,వార్డ్ సభ్యులు చొడిశెట్టి పాండు రంగారావు,కంచి శ్రీను పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని హసన్ బాద వెల్ఫేర్ హాస్టల్ వద్ద మొక్కలను నాటారు.

## నన్నయ వసతి గృహాలకు కొత్త కళ పనులను పరిశీలించిన వీసీ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ హాస్టల్స్ కు కొత్త కళ సంతరించుకుంటుంది. వసతీ గృహాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చి భవనాలకు రంగులు వేయించి కొత్త రూపాన్ని దిద్దుతున్నారు. సోమవారం ఉమెన్స్ హాస్టల్ పనులను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ పరిశీలించారు. యూనివర్సిటీ ఇంజనీర్లు మరియు హాస్టల్ సిబ్బందికి రిపేరింగ్ వర్క్స్ కు సంబంధించిన పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వేసవి సెలవులు వచ్చిన వెంటనే హాస్టల్స్ పై దృష్టి సారించామని మెన్ అండ్ ఉమెన్ హాస్టల్స్ లో రిపేరింగ్ వర్క్స్ చేయించామని చెప్పారు. హాస్టల్ లోని కారిడార్లు, కిచెన్, లివింగ్ రూమ్స్, వాష్ రూమ్స్ లలో ఫ్లోరింగ్ రిపేర్లు, ప్లబ్లింగ్, ఎలక్ట్రికల్, శానిటరీ వర్క్స్ చేయించామన్నారు. హాస్టల్ పరిసరాలలోని తుప్పలు, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచామన్నారు. ప్రస్తుతం బిల్డింగ్ పెయింటింగ్ వర్క్స్ జరుగుతున్నాయనని తెలిపారు. తాగునీటి సమస్యలు తొలగించేందుకు ఉమెన్స్ హాస్టల్ లో అదనంగా ఒక ఆర్.వో. ప్లాంట్ ను ఏర్పాటు చేసామని చెప్పారు. త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులను విడిచి హాస్టల్స్ కు వచ్చిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని, తద్వార విద్యార్థులు చదువుపై దృష్టి సారిస్తారని తెలియజేశారు. హాస్టల్స్ లో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు యూనివర్సిటీ ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.

## పి జి ఆర్ ఎస్ - మీ కోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి.

### డివిజనల్ పరిపాలన అధికారిణి యం. సుజాత

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని సబ్ కలెక్టర్ కార్యాలయ డివిజనల్ పరిపాలన అధికారిణి యం. సుజాత డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను ఆర్డీఓ తరపున డివిజన్ స్థాయి అధికారులతో కలసి డివిజనల్ పరిపాలన అధికారిణి యం. సుజాత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 4 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.రాజమహేంద్రవరం రూరల్ పాలమూరు గ్రామానికి చెందిన కె రమేష్ అనే వ్యక్తి తనకు నీటి కొళాయి సమస్య ఉన్నందున నీటి కొళాయి కనెక్షన్ ఇప్పించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకుని ఉన్నారు.కోరుకొండ మండలం మునుగోలు గ్రామానికి చెందిన వై వరలక్ష్మి అనే మహిళ తనకు గల భూమిని రి సర్వే చేయించి తగు న్యాయం చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు నందు పేర్కొన్నారు.ఆనంద్ నగర్ కు చెందిన ఏ అనిల్ అనే వ్యక్తి తనకు ఎటువంటి జీవనాధారం లేనందున రేషన్ కార్డు ఇప్పించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకుని ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా యోగాంధ్ర ర్యాలీకి విశేష స్పందన- యోగాతోనే ఆరోగ్య వైభోగం

- ప్రతి మనిషి మనసులో యోగా ముద్ర పడాలి
- జిల్లాలో 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పాలన్నది లక్ష్యం
- అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు శిక్షణ ఇస్తున్నాం
- నగరంలో మూడువేల మందితో మెగా యోగాంధ్ర ర్యాలీ
- ర్యాలీకి తరలివచ్చిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, యోగా ఔత్సాహికులు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజభూమి ప్రతినిధి,విజయవాడ:

యోగా ఆవశ్యకతను చాటిచెప్పేందుకు నిర్వహిస్తున్న యోగాంధ్ర ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని, జిల్లాలో పది లక్షల మందికి యోగాసనాలు నేర్పేందుకు అయిదువేల మంది ట్రైనర్లతో శిక్షణ ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగాతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి, జీవితాంతం యోగా సాధన చేసేలా ప్రజలను ప్రోత్సహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి వడివడిగా అడుగులేస్తూ యోగాసనాల ఉపయోగాలను చాటిచెప్పారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమాల ద్వారా మన భారతీయ వారసత్వ సంపద యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేసే గొప్ప ప్రయత్నం జరుగుతోందని.. ఇందులో భాగంగా



20వ రోజు యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మెగా యోగా ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశంలో పుట్టిన యోగా నేడు విశ్వవ్యాప్తమవుతోందని, నేడు ఎన్నో దేశాల ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకుంటున్నారన్నారు. గౌరవ ప్రధానమంత్రి, గౌరవ ముఖ్యమంత్రి పిలుపుతో మన దేశం, మన రాష్ట్రంలో యోగాకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, ప్రతిరోజూ యోగాసనాల అభ్యసన ద్వారా రోగాలు, రుగ్మతలు దరచేరవని పేర్కొన్నారు. రాష్ట్రంలో జూన్ 21 నాటికి కనీసం రెండు కోట్ల మందికి, జిల్లాలో దాదాపు పది లక్షల మందికి యోగాసనాలను నేర్పించేందుకు ప్రతి గ్రామం, పట్టణంలోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 5 వేల మంది యోగా ట్రైనర్లతో ప్రజలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. రోజూ వివిధ వర్గాల వారితో.. చిన్నారుల నుంచి సీనియర్ సిటిజన్స్ వరకు అందరికీ యోగాసనాలను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు.

యోగాసనాలు వేయండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి:

యోగాసనాలు వేయండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి.. అనే నినాదంతో యోగాపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణులతో రూపొందించిన 45 నిమిషాల సరళ యోగా కామన్ ప్రోటోకాల్తో యోగాసనాలను నేర్పిస్తున్నట్లు వివరించారు. ఒత్తిడి రహిత జీవిత ప్రయాణానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్న విషయాన్ని వివరిస్తూ తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో మీడియా కూడా కీలకపాత్ర పోషిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. అధికారులతో కలిసి డ్రగ్స్ వద్దు బ్రో (1972 టోల్ ఫ్రీ నంబరు) నినాదంతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. డ్రగ్స్ భూతాన్ని సమాజం నుంచి తరిమేసే లక్ష్యంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను అమలుచేస్తున్నామని, డ్రగ్స్ రహిత జిల్లా, రాష్ట్రం లక్ష్యంగా భాగస్వామ్య పక్షాలతో కలిసి కృషిచేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

యోగా మెగా ర్యాలీ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్స్, యోగా శిక్షణ సంస్థలు, యోగా గురు సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

## పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులపై సమీక్ష జూన్ 30 నాటికి పనులు పూర్తి చేయాలి

### రానున్న 20 రోజులు అత్యంత కీలకం

### - మంత్రి నిమ్మల రామా నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల కు సంబంధించి పనులను జూన్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక ఇరిగేషన్ కాటన్ గెస్టు హౌస్ లో ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టులు సలహాదారు ఎమ్. వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సీ నరసింహ మూర్తి తో కలిసి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై మంత్రి సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా జూన్ 30 కి నాటికి నీరు అందించాలని ఉద్దేశ్యం తో అందుకు అనుగుణంగా



షెడ్యూల్ నిర్ణయించడం జరిగిందని, ఎనిమిది ప్యాకేజీల తో కూడిన పనులను వేగవంతం చేసే క్రమంలో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా ప్యాజీలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పనుల పురోగతి పై ప్యాకేజీ కింద వివిధ సూపరింటెండెంట్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా చేపట్టిన పనులు పురోగతి, ప్రస్తుత యదార్థ స్థితి పై మంత్రి సమీక్షించడం జరిగింది. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం లో వెనుకబడిన ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరణ కోరాలని ఆదేశించారు. ఇప్పటికే ఆమేరకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలియ చేయగా, ఏ విధమైన వివరణ కోరడం జరిగింది వాటిని అందచెయ్యాలన్నారు. ఆయా ప్యాకేజీ కింద పనులు చేపట్టడం లో నిర్లక్ష్య వైఖరి ఉంటే, రొటీన్ పద్ధతిలో వివరణ కోరడం సముచితం కాదని తెలిపారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి చెయ్యడం కోసం 20 రోజుల సమయం ఉందని, ఈ 20 రోజులు అత్యంత కీలకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి, నీరు విడుదల చేయాలని లక్ష్యం తో ఉందని, మీరు దృష్టి పెట్టి, సంకల్పం తో ముందుకు అడుగులు వేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మంత్రి తెలిపారు. నిధులు మంజూరు విషయంలో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతి పై ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర ర్యాలీకి విశేష స్పందన

### 2100 మందితో నగరంలో యోగా పై అవగాహన ర్యాలీ

### 16 వ రోజు ఉపాధి హామీ జాబ్ కార్డు దారులతో యోగా సాధన కు ఏర్పాట్లు

### - జేసీ చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

యోగా సాధన చేయడం ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలనీ, ప్రజల్లో అవగాహన కల్పించే విధానంలో జిల్లా నుంచి సచివాలయ స్థాయి వరకు ర్యాలీ నిర్వహించినట్లు జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.

సోమవారం ఉదయం స్థానిక వై జంక్షన్ నుంచి దేవిచౌక్ వరకు తిరిగి వై జంక్షన్ కు 15 వరోజు యోగాంధ్ర కార్యక్రమం భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, యోగా సాధన తో మెదడు ప్రశాంతంగా ఉండడమే కాకుండా మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. మన ఆరోగ్యం మన బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఆదిశలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం కోసం నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో యోగా సాధన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా సోమవారం సుమారు 2100 మందితో నగరంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. జూన్ 10 మంగళవారం ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రహదారి పై ఉపాధి హామీ జాబ్ కార్డు దారులలో యోగంధ్రా కార్యక్రమం నిర్వహించడం




జరుగతుందని వెల్లడించారు. ఈ సాధన కార్యక్రమం లో అన్ని వర్గాల, రంగాల వారీని కలుపుకుని వెళ్ళడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ యోగా సాధన కార్యక్రమం లో విద్యుత్ సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి. తిలక్ కుమార్, వైద్యాధికారి డా కోమలి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్, ఆయుష్ వైద్యులు డాక్టర్ కె సీహెచ్ రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి. కేజియా, వైద్యాధికారులు , వయో వృద్ధులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు, ఆరోగ్య మిత్రాలు, నర్సులు , పలు శాఖలకు చెందిన ఉద్యోగులు, బ్రహ్మ కుమారి సిస్టర్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ొవిద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకే అవార్డులు

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం




విద్యా వ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు . సోమవారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ నందు జిల్లా స్థాయి షైనింగ్ స్టార్ - 2025 అవార్డులను 168 మంది విద్యార్థిని విద్యార్థులకు అందించి సత్కరించారు ఈ సందర్భంగా ఆయన 10, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో సైనింగ్ స్టార్స్ అవార్డ్-2025' పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ఈ షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యనభ్యసించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 139 మంది ఇంటర్మీడియట్లో 29 మంది వెరసి 168 విద్యార్థినీ విద్యార్థులకు ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ 20 వేలు, నగదు బహుమతి ప్రశంసా మెడల్ ను బహుకరించి ఘనంగా సన్మానించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కేటగిరీలో వీరిని ఎంపిక చేశారన్నారు. పది,ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత, నైపుణ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో అవార్డుల బహుకరిస్తున్నట్లు తెలిపారు. పేరెంట్-టీచర్స్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రోగ్రెస్లో పురోగతి సాధించాలన్నారు వెనుకబడిన విద్యార్థుల కోసం కేర్ టేకర్ వ్యవస్థ ద్వారా ప్రతి జూనియర్ ఒక్కొక్క ఉపాధ్యాయుడికి కనీసం 10 మంది విద్యార్థులను దత్తత తీసుకుని ఫలితాలను మెరుగుపర్చే బాధ్యత అప్పగించాలన్నారు

ఈ విద్యా సంవత్సరం నుంచి కరిక్యులమ్లో మార్పులు చేస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపా లన్నారు అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతికతలకు అనుగుణంగా కొత్త పాఠ్యాంశాలను పరీక్షా విధానాన్ని అమలు చేయాలన్నారు. 8 9 10 తరగతుల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అత్యంత ముఖ్య మని ముందుగా నిర్దేశిం చుకున్న గోల్స్ సాధించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ద్వారా మార్గాలను అన్వేషించు కొని కెరీర్ కౌన్సిలింగ్, ద్వారా కెరీర్ ప్లానింగ్ చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన ముచ్చటించి భవిష్యత్తులో కెరీర్ ప్లానింగ్ అంశాలను ఆరా తీశారు. అదేవిధంగా ఆ యొక్క గోల్స్ సాధనకు చేపట్టాల్సిన మార్గాలు కార్యాచరణ ప్రణాళికలు గూర్చి వారికి విశదీకరించారు. .పి గన్నవరం శాసన సభ్యులు జి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డు ప్రధాన ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించి జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలన్నారు విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు నాగమణి మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్రంలో 14వ స్థానంలో ఉన్న జిల్లాను ఈ ఏడాది జిల్లా కలెక్టర్ వారి దార్శనికత ప్రత్యేక చొరవ, మార్గ నిర్దేశన%శీ%తో విద్యా శాఖ జిల్లాను రెండో స్థానంలోకి తీసుకువచ్చామన్నారు భవి ష్యత్తులో మొదటి స్థానానికి తీసుకుని వచ్చేలా ప్రత్యేక చొరవ చూపడానికి కృషి చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష విద్యాశాఖ పదవ తరగతి లో జిల్లాను రాష్ట్రంలో రెండో స్థానానికి తీసుకుని రావడానికి చేపట్టిన అం శాలు గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి వి సోమశేఖర రావు, సర్వ శిక్ష ఏపీసి జి మమ్మీ హనుమంతరావు, సుబ్రహ్మణ్యం జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం తదిత రులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## వివిధ కార్యక్రమాల్లో పాల్గొనటానికి జిల్లాకు విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, అధికారులు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





జిల్లాలో షైనింగ్ స్టార్స్, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం ఏలూరుకు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్బంగా వట్లూరు సర్. సిఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

## 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం

### జీలుగుమిల్లి లో నిర్వహించిన 'యోగంధ్రా'ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి, జీలుగుమిల్లి




రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండల కేంద్రం లోని సోమవారం' యోగాంధ్ర'ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. జీలుగుమిల్లి ప్రధాన కూడలి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు యోగా కు సంబందించిన స్లోగన్లతో ర్యాలీ సాగింది. ఈ ర్యాలీ కార్యక్రమం లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహనా కోసం రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. నేటి మానవాళికి యోగా చాలా ముఖ్యమని యోగా చేయటం వలన మానవ శరీరం లో అన్ని అవయవాలు సమృద్ధిగా పనిచేస్తాయని దీనితో మనిషి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించడం తో పాటు మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, సర్పంచ్ చిర్రి జగదాంబ,ఎంపిపి కొర్సా పోశమ్మ,తాటియాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు,అంకంపాలెం ఎంపిటిసి నాలి శ్రీను,కూటమి నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు,గంధ వెంకటేశ్వరరావు,అధికారులు తహసీల్దార్ ఉదయ్ నాయక్,ఎంపిడివో నిఖిల్,సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశవరావు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన ఆచారం అయినా భూమి పండుగ మహొత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి.



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో జరుగుతున్న గిరిజన సాంప్రదాయ భూమి పండుగ వేడుకలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే పోలవరం నియోజకవర్గం లో ప్రజలు సుభిక్షం గా ఉండాలని పూజలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లగా సాంప్రదాయ పద్దతిలో ప్రతి ఏటా జరుపుతున్న భూమి పండుగ కు ఒక చరిత్ర తో కూడిన ప్రత్యేకత ఉందన్నారు. మే నెల వరకు భూమి కి నీరు లేక జూన్ నెల వర్షాలతో భూమి చల్లబడి నాటిన విత్తనాలు మొలకెత్తి రైతులకు ఏ నష్టం వాటిల్లకుండా చూడాలని ఆ దేవతను కొలుస్తూ సాంప్రదాయ నృత్యాలు,పాటలతో సంతోషం గా పిల్లా పాపలతో చేసుకొనే పండుగా అని అన్నారు. ఈ పండుగ ఏజన్సీ ప్రాంతానికి ఒక పెద్ద ప్రతీక గా గిరిజన సంప్రదాయాన్ని చాటి చెప్పే చిహ్నం గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు యోగ అవగాహన కలిగి ఉండాలి :బిజెపి ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ప్రతి ఒక్కరూ యోగ పైన అవగాహన కలిగి ఉండాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలంలోని లక్ష్మీపురంలో సోమవారం' యోగాంధ్ర' ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పొలగం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. యోగా కు సంబందించిన స్లోగన్లతో ర్యాలీ సాగింది. ఈ ర్యాలీ కార్యక్రమం లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహనా కోసం రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రధాన కార్యదర్శి అన్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలో నేటి మానవాళికి యోగా చాలా ముఖ్యమని యోగా చేయటం వలన మానవ శరీరం లో అన్ని అవయవాలు సమృద్ధిగా పనిచేస్తాయని దీనితో మనిషి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించడం తో పాటు మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ర్యాలీ జలపావరిగూడెం గ్రామంలో విశేష ర్యాలీ

ప్రజాభూమి, కామవరపుకోట




జూన్ 21, 2025 – అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కామవరపుకోట మండల టీడీపి అధ్యక్షులు ఏలూరి హరిరామకృష్ణ (హరిబాబు) నాయకత్వంలో జలవారిగూడెం గ్రామంలో ప్రత్యేక యోగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ సచివాలయం సిబ్బం ఏఎన్ఎం, నర్సులు,యువత, మహిళలుసక్రమంగా పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటారు. హరిబాబు మాట్లాడుతూ"యోగా మన జీవితానికి మార్గదర్శి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరం. ఈ రోజు మనం మొదలుపెట్టే ఈ ఆరోగ్య యాత్రను ప్రతి రోజు కొనసాగించాలి." అన్నారు.

## ఘనంగా భగవాన్ బిర్స ముండా వర్ధంతి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




మండలంలోన కంసాలికుంటలో తెల్లం దేవరాజు అధ్యక్షతన భగవాన్ బిర్సముండా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భగవాన్ బిర్స ముండా వర్ధంతి సందర్భంగాఆదివాసి నాయకులు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తితో ప్రతి ఒక్క ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని, ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ఆత్మ గౌరవాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. బిర్స ముండా పోరాట స్ఫూర్తిని ప్రతి ఆదివాసి అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు, ఆదివాసి జేఏసీ ఏలూరు జిల్లా చైర్మన్ మొడియం శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య (భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు , నిర్వహణ కార్యదర్శి తెల్లం రవి ప్రసాద్ (భారత్ ఆదివాసి పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు), ఆదివాసి సంక్షేమ పరిషత్ బుట్టాయగూడెం మండల ప్రధాన కార్యదర్శి పొడియం కొవ్వాడయ్య, ఏలూరు జిల్లా కార్యదర్శి పూసం శ్రీను, ఆదివాసి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఇరప దుర్గా ప్రసాద్, గ్రామస్థులు సరియం పున్నయ్య, కంగాల మంగరాజు, తెల్లం సూరిబాబు పాల్గొన్నారు.

## విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ఏపీ అడుగులు: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

**175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలు వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**

**వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



గత ఐదేళ్ల వైయస్సార్సీపి ప్రభుత్వం సాగించిన అరాచక పాలనలో జరిగిన విధ్వంసం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు ముందుకు వేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్వర్ణాంధ్ర విజన్ కార్యాలయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సహచర ఎంపీలతో పాటు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా "పీ–4" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగు తుందని, దాతల నుంచి కూడా చక్కటి స్పందన వస్తుందని ఎంపీ తెలిపారు. భవిష్యత్తులో ఏఐ, క్వాంటం కంప్యూటర్ ప్రపంచాన్ని శాసిస్తాయని, ఇప్పటి నుంచే యువత ఆ దిశగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెస్ఎంలను ఏర్పాటు చేస్తుందని, చింతలపూడి నియోజకవర్గంలో ఇప్పటికే ఎంఎస్ ఎంఈ ఏర్పాటుకు శంకుస్థాపన చేయటం కూడా జరిగిందని, అతి త్వరలో రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ప్రసంగంలో వివరించారని ఎంపీ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ కావ దానికి త్వరలో "వాట్సాప్ గవర్నెన్స్" ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంసిద్ధత వ్యక్తం చేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## ఏలూరులో రేషన్ షాపు పాఠశాలను తనిఖీచేసిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్..

**ఇప్పటివరకు రాష్ట్రంలో 80 శాతం మందికి రేషన్ సరఫరా..**

**వృద్ధులు, దివ్యాంగులకు ప్రతినెలా 5వ తేదీ లోపు ఇంటివద్దనే రేషన్ అందజేత..**

**ఈనెల 12 నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పదకంలో స్కూల్స్, కాలేజిల్లో విద్యార్ధులకు సన్నబియ్యంతో భోజనం..**

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహార్..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఖచ్చితమైన తూకంతో రేషన్ సరుకులు అందిస్తామని, ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు. సోమవారం ఏలూరులోని షాపు నెం. 74 చౌక ధరల దుకాణాన్ని, స్థానిక ఈదర సుబ్బమ్మ నగరపాలక ఉన్నత పాఠశాలను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఒకవైపు రైతుబొమ్మతో పాఠశాలకు సరఫరాచేసిన 25 కేజీల కొత్త బియ్యం బస్తాలను, రాగిపిండి, బెల్లంపొడి ప్యాకెట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్బంగా కొత్త రేషన్ విధానం అమలుపై స్థానిక మహిళ డి. వెంకటలక్ష్మి తదితరుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా డీలర్ ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. చౌకదరల దుకాణాన్ని మంత్రితనిఖీ చేశారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు, ఇంటర్ నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును ఆడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిత్యావసరవస్తువుల నిల్వలను పరిశీలించారు. బోర్డుపై డీలర్ కు సంబంధిం చిన నెంబర్లను ఎస్ఓపి ప్రకారం ప్రదర్శించకపోడటంపై డీలర్ రాజులపాటి గంగాధరరావును ను మంత్రి నిలదీశారు. షాపును సున్నంవేసి మంచి వాతావరణంలో ఉంచవలసిన బాధ్యత ఉందని అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 65 సంవత్స రాలు దాటిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు సంబంధించి ఇంకా డోర్ డెలివరీ పూర్తిచేయకపోవడంపై మంత్రి డీలర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత రేషన్ షాపులను క్షేత్రస్థాయిలో పర్యటించి జవాబు దారీతనం పెంచాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. రేషన్ పంపిణీలో నిర్లక్ష్యానికి తావులేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతినెలా 5వ తేదీ లోపే నూటికి నూరుశాతంపంపిణీ చేయాలని స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఏమైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. గౌ. ముఖ్యమంత్రి, గౌ. ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకుల పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపు ఉదయం, సాయంత్రం వేళల్లో రేషన్ షాపు నుంచి లబ్దిదారులు వారికి అనుకూలమైన సమయాల్లో సరుకులు తీసుకునేలా సౌకర్యం కల్పించామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో కోటి 42 లక్షల కుటుంబాలకు సరుకులు అందించే అద్భుతమైన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 29,791 రేషన్ దుకాణాల పరిధిలో కోటి 46 లక్షల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులు అందిచాల్సివుండగా ఇప్పటికే దాదాపు కోటి 14 లక్షల కుటుంబాలకు రేషన్ అందించామన్నారు. అదే విధంగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు సంబంధించి 15 లక్షల 75 వేల కుటుంబాలకు రేషన్ అందించాల్సి ఉండగా ఇంతవరకు 12 లక్షల 46 వేల కుటుంబాలకు ఇంటికే రేషన్ సరఫరా చేశామన్నారు. కొన్ని డెత్ కేసులు, మైగ్రేషన్ మూలంగా అక్కడక్కడ రేషన్ పంపిణీ జరగలేదన్నారు. మొత్తంమీద 80 శాతం ప్రక్రియ పూర్తయిందన్నారు. సర్వర్ సాంకేతిక లోపాలు, ఇతర కారణాలు మూలంగా రేషన్ నిలుపుదల చేయవద్దని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, వాట్సాప్ లో ఫోటో తీసుకొని సంతకం చేసుకుని సరుకులు ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు. ఆతర్వాత రీకన్సలైజేషన్ సమయానికి ఈఫోస్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా డొక్కా సీతమ్మ మధ్యా హ్నం భోజన పథకంలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజిల్లో చదివే విద్యార్ధులకు మరింత నాణ్యతగా భోజనం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా సన్నబియ్యంతో విద్యార్ధులకు భోజనం అందించే ప్రక్రియను ఈనెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే 25 కేజీల పరిణామం కలిగి క్యూఆర్ కోడ్ తో బియ్యం ప్యాకెట్లను పాఠశాలలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతు పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం రైతుల్లో మరింత భరోసా కల్పించే విధంగా వారు పండించిన ధాన్యంకు సంబంధించి బియ్యాన్ని ఆయా పాఠశాలల్లో మద్యాహ్నం భోజన పథకానికి వినియోగించడం జరుగుతుందన్నారు. ఈనెల 12న ప్రారంభించి ఆ కార్యక్రమానికి ఆయా రైతులను సంబంధిత పాఠసాలలకు ఆహ్వానించి బియ్యం పంపిణీ చేస్తామన్నారు. మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, విజయవాడ ఆర్.టి.సి. రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఎస్ఓ పి. శివరామమూర్తి, స్థానిక కూటమి నాయకులు నారా శేషు, తదితరులు ఉన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని వేడుకున్నాం

**కొర్రాజుల పెద్దమ్మ తల్లి జాతర నిప్పుల గుండం ప్రవేశంతో పరిసమాప్తం**

**వందలాదిగా తరలివచ్చిన గిరిజన భక్తులు**

**15 మంది గణాచారులతో 8 రోజులు పాటు పండుగ**

**భక్తులతో మునిగిపోయిన మొలగలంపల్లి పంచాయతీ**

**ప్రధాన ఘన ఆచార్యులు - బేతి వెంకన్న**

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి





అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోర్రాజుల ప్రధాన గణపతి బేతి వెంకన్న అన్నారు. కొర్రాజుల పెద్దమ్మ తల్లి జాతర వారం రోజులు పాటు అంగరంగ వైభవంగా కిటకిటలాడిపోయింది. ప్రధాన పూజారి బేతి వెంకన్న (పోతురాజు గణాచారి ) పాటు 15 మంది గణాచార్యులు వారం రోజులు పాటు ములగలంపల్లి పంచాయతీలో అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి జాతరను నిర్వహింప చేశారు. అమ్మవారిని గద్దె పెట్టిన దగ్గర నుండి సంద్ర చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నిప్పుల గుండం తయారుచేసి, అమ్మవారు నిప్పుల గుండం ప్రవేశ అనంతరం జాతరకు ముగింపు నిర్వహింప చేశారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శుద్ధి శుచితో నిప్పులు గుండం తొక్కుతారని, పీడలు దూరమై మంచి జరగాలని అమ్మవారి దీవిస్తారని చెప్పారు. ములుగులంపల్లి పంచాయతీతో పాటు జీలుగుమిల్లి మండలంలోని పలు గ్రామాల నుండి గిరిజనులు తరపున వచ్చారు. నిప్పుల గుండు ముందు రోజు పోతుపోటు నిర్వహించి, చెట్లకు పూజ నిర్వహించి మేళతాళాల మాయాన నిప్పుల గుండం తయారు చేస్తారు. అనంతరం అమ్మవారిని తోడుకొని వచ్చి, భక్తులు, గణాచార్యులు , వేలాది మంది సమక్షంలో మేళతాళాలమయాన అమ్మవారిని నిప్పుల గుండం ప్రవేశం నిర్మింప చేస్తారు. అనంతరం మహా నివేదన చేసి, ప్రసాద పంపిణీ నిర్వహింప చేస్తారు. ప్రసాదం కోసం అనేక

గ్రామాల నుండి గిరిజనులు తండోపతండాలుగా వస్తారు. అమ్మవారి దర్శనం అనంతరం, ప్రసాదం స్వీకరించి గిరిజనులు తరలి వెళ్తారు. అన్ని బాగుంటే మరో మూడు సంవత్సరాల తర్వాత కలుస్తామని అమ్మవారికి చెప్పి బయలుదేరుతారు. అప్పటివరకు ఆయా కుటుంబాలకు అమ్మవారి అండదండగా ఉంటుందని గిరిజనుల నమ్మకం. ఈ నమ్మకంతోనే ఏటా ఏటా నిప్పులు గుండానికి గిరిజనులు పోటెత్తుతున్నారని ప్రధాన గణాచార్యులు చెప్పారు. వారు రోజులపాటు ఏ విధమైన ఆటంకం కలగకుండా, కమిటీ నిర్వాహకులు, పెద్దలు తగు చూసి సూచనల ప్రకారం నిర్వహింపచేశారు. అమ్మవారి దయవల్ల ఏ విధమైన ఆటంకో లేకుండా జాతర నిర్వహింప చేసామని కమిటీ నిర్వాహకులు చెప్పారు.







ప్రజాభూమి


## బద్ది షన్విత్ పుట్టినరోజు సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు మజ్జిగ పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి, ఏలేశ్వరం



వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు మనవడు పుట్టినరోజు బద్ది షన్విత్ పుట్టినరోజు సందర్భంగా ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వాసుపత్రి చైర్మన్ వాగు రాజేష్ విచ్చేసారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ గత ఎనిమిది వారాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని, సోమవారం మైరాల నాగేశ్వరరావు మనవడు బద్ది షన్విత్ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేపట్టడం జరిగిందని షన్విత్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నాగేశ్వరరావు చేయాలని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బుగత శ్రీనివాస్,రాతి కింద సతీష్,స్వరూప్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారు

### ఏలేశ్వరం నగర్ పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక పరమేశ్వర పిరమిడ్ జ్ఞాన మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రాజశేఖర్ మాస్టారు శిక్షణలో నగర పంచాయతీ ఉద్యోగులు పాల్గొని యోగాను అభ్యసించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం జరిగిన ప్రజా అవగాహన ర్యాలీలో యోగా ఔన్నత్యం గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, యోగ రాజు మాస్టర్, జట్ల సోమరాజు మాస్టర్, పారేపల్లి వెంకటరమణ మరియు నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒమ్మంగిలో యోగాంధ్ర ర్యాలీ

### అందరూ యోగాసనాలు వేసి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించాలి..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు సోమవారం ప్రత్తిపాడు మండలం, ఒమ్మంగి గ్రామంలో "యోగాంధ్ర" ర్యాలీ నిర్వహించడమైనది. ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన ప్రపంచ యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని అందులో భాగంగా ప్రజలందరికీ యోగపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈరోజు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఆరోగ్యంగా జీవించేందుకు అందరూ యోగాసనాలు, ప్రాణాయామం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పదిలో ఫస్ట్, సెకండ్ సాధించిన విద్యార్థినిలకు కలక్టర్ చేతుల మీదుగా అవార్డు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మండల కేంద్రంలోని కేజీబీవీ రేఖపల్లి పాఠశాల నందు 2024-25 సంవత్సరంలో పాడిపరిక్షల్లి ప్రథమ ద్వితీయ మార్కులు సాధించిన పిట్ట.నాగలక్ష్మి, కొంగ.ప్రణవి విద్యార్థినిలకు అల్లూరి సీతారామరాజు కలక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదగా సోమవారము సైనింగ్ స్టార్ అవార్డు అందించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ పి.వెంకమ్మ, స్టాఫ్ విద్యార్థినులను అభినందించారు.

## జగ్గంపేటలో యోగ పై అవగాహన ర్యాలీ..

ప్రజా భూమి జగ్గంపేట




కాకినాడ జిల్లా జగ్గంపేటలో సోమవారం ఉదయం జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ జి.శివ ఆధ్వర్యంలో యోగ పై అవగాహన కల్పిస్తూ అన్ని శాఖల అధికారులు సిబ్బందితో సామూహిక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు.ఈ సందర్భంగా సామూహిక ర్యాలీని జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు.ప్రతిరోజు యోగా చేయడం వల్ల యోగ తోడుంటే మీకు భయం లేదు, రోగము లేదన్నారు.యోగాంధ్ర స్వర్ణాంధ్ర, యోగ భారత్, స్వచ్ఛభారత్ అంటూ నినాదాలతో జగ్గంపేట పంచాయతీ వద్ద నుంచి ఎమ్మెల్యే కార్యాలయం, శ్రీరాంనగర్, నెహ్రూ కాలనీ, జగ్గంపేట మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంకి రాంబాబు, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డి ఎం భాస్కరరావు, సిడిపిఓ ఎం. పూర్ణిమ, ఏపీఎం ప్రశాంతి, ఏఎన్ఎంలో ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెటర్నరీ క్యాంపులు పెట్టి, వ్యాధి నిరోధక టీకాలు వేయాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలో తక్షణమే వెటర్నరీ జిల్లా అధికారులు, మండల వెటర్నరీ డాక్టర్ తక్షణమే వెటర్నరీ క్యాంపులు పెట్టి, గొర్రెలకు మేకలకు గేదెలకు వ్యాధి టీకాలు మరియు నత్తల మందులు ఏర్పాటు చేయాలనీ, యాదవ సంఘం మండల ప్రెసిడెంట్ మోడెం నరేష్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ నెల మొదటి వారం నుంచి గొర్రెలకు రకరకాల వ్యాధులు వ్యాపిస్తూనే ఉన్నాయి కాబట్టి, వ్యాధి నిర్ధారణ చేసి మందులు ఏర్పాటు చేయాలనీ రైతులు కోరుచున్నారు. రానున్న వరదలు దృష్టిలో పెట్టుకొని వెటర్నరీ మెడిసిన్స్ హాస్పటల్లో స్టాకు ఉండేలా చూడాలని రైతులు కోరుచున్నారు. అలాగే గొర్రెలకు పేడ పరీక్ష రక్త పరీక్ష నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయాలని రైతులు వెటర్నరీ జిల్లా అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మోడెం వీరస్వామి. కట్టిపోయిన రాజు. మోడెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడలో టిటిడి కళ్యాణమండపం (బాలాజీ చెరువు) లో జరిగిన 10వ మరియు ఇంటర్మీడియట్ తరగతులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు అందించే "షినింగ్ స్టార్స్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగూరు నారాయణ జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) , పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్. ఎన్ వర్మ తదితరులతో కలిసి పాల్గొన్న శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## వై ఆర్ సి మిగులు భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేష్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




పేదలకు ఇళ్ల స్థలాలు కోరుతూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కుశరాజుకి వినతిపత్రం అందజేశారు.ఏలేరు ప్రాజెక్టు మిగులు భూమి 9 ఎకరాల 19 సెంట్లు భూమిని పేదలకు ఇవ్వాలని కోరుతూ 2017 సంవత్సరంలో కొసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో 260 మంది లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ నేపథ్యంలో 2022 హై కోర్టు ఉత్తర్వులు ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసినా,అప్పటి వైసిపి ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూముల్లో 62 మంది లబ్ధిదారులకు మాత్రమే ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని కొసిరెడ్డి గణేష్ అన్నారు.మిగిలిన వారితో పాటు అర్హులైన ప్రజలకు హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ వై ఆర్ సి స్థలంలో ప్రస్తుత ప్రభుత్వం సూచనల మేరకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున కేటాయించాలని స్థానిక తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు.పేదలకు న్యాయం జరగని ఎడల సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రాపార్టీ తరఫున అర్హులైన వారికి మా సమక్షంలోనే ఆ స్థలంలో స్థలాలను కేటాయించి పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గండేటి నాగమణి,గుమ్మడి పాదాలమ్మ,కందుల వరలక్ష్మి,వడ్డాది గంగాభవాని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి ఆనంద్ పాల్,ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు కందుల కృపాప్రసాద్,కందుల క్రాంతి,గోనాపు సాయి,కొంతం రాజు,సందక ప్రసాద్,కరోతు శ్రీను,అంకంరెడ్డి రాజా,వడ్డాది గంగాభవాని,తిర్రి గంగాభవాని,ఆలేటి రాజారావు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ 2025 అవార్డులు పొందిన ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థినీలు

### అభినందించిన కరస్పాండెంట్ సుంకర వీరబాబు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రత్తిపాడు మండల ప్రథమ,తృతీయ స్థానాల్లో నిలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా అవార్డు (షైనింగ్ స్టార్ 2025)కు ఎంపికైన ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థినీలు పల్లాటి లాస్య మనస్విని,గొర్ల దుర్గా వైష్ణవిలలు ఎంపికయ్యారు.వీరికి కాకినాడలో బాలాజీ చెరువు కూడలి వద్ద గల టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి రమేష్ అధ్యక్షతన మంత్రి పొంగులేటి నారాయణ,జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకంతో పాటు,ప్రశంసా పత్రం షీల్డ్ అందుచేశారు.ఈ సందర్బంగా శ్రీ భారతి విద్యానికేతన్ కరెస్పాండంట్ సుంకర వీరబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా షైనింగ్ స్టార్ అవార్డులకు 132 మంది ఎంపిక కాగా ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్లో పదవతరగతిలో ప్రత్తిపాడు ప్రథమ,తృతీయ స్థానాలు సాధించిన పల్లాటి లాస్య మనస్విని,గొర్ల దుర్గా వైష్ణవిలకి నగదు ప్రోత్సాహకంతో పాటు షీల్డ్ రావడం జరిగింది అన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఈ వారం అన్న క్యాంటీన్ దాతలు జగ్గంపేట నియోజకవర్గంలో మహిళా శక్తి కమిటీ

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట నియోజకవర్గం మహిళా శక్తి కమిటీ సభ్యులు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ముందుగా మహిళా శక్తి సభ్యులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు జగ్గంపేట నియోజకవర్గం మహిళా శక్తి కమిటీ సభ్యులు అందరూ కలిసి అన్నా క్యాంటీన్ అన్నదానం నిర్వహించామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఎల్లాటి అమ్మాజీ, పాఠం శెట్టి వెంకటలక్ష్మి, గెద్దాడ సత్య వేణి, రాపాక లక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, చెక్కా మరియా, సుజాత, కడారి లక్ష్మి, తిప్పన సత్యవతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేసిన మంత్రులు ఎమ్మెల్యేలు

ప్రజా భూమి జగ్గంపేట






కాకినాడ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో కాకినాడ టీటీడీ కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన షైనింగ్ స్టార్స్ -2025 కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు శ్రీ. పి. నారాయణ గారితో,మరియు శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ వారితో కలిసి పాల్గొన్న జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం లికాకినాడ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో కాకినాడ టీటీడీ కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన షైనింగ్ స్టార్స్ -2025 కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు పి. నారాయణతో,మరియు శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ వారితో కలిసి పాల్గొన్న జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు.లిపాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు.

## తిరుమల నాదనీరాజనంలో నృత్య ప్రదర్శన

### ముళ్ళ పూడి ఈశ్వరిని అభినందించిన టిటిడి బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట కు చెందిన నృత్య కళాకారిణి ముళ్ళ పూడి ఈశ్వరిని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సాల్వతో సత్కరించి ఆశీస్సులు అందించారు, ఈనెల 7వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన మండపం నాదనీరాజనంలో కూచిపూడి ప్రదర్శనతో వెంకటేశ్వర స్వామి వారికి నాదనీరాజనం సమర్పించిన చిరంజీవి ఈశ్వరీ ని డాన్స్ టీచర్ ముళ్ళ పూడి విజయలక్ష్మి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కూచిపూడి నాట్యం ప్రదర్శించిన చిరంజీవి ఈశ్వరి జాతీయంగానే అంతర్జాతీయంగా కూడా ప్రదర్శన ఇచ్చి జగ్గంపేటకు మంచి పేరు తీసుకురావాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడప భరత్ బాబు, రేఖ బుల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైనింగ్ స్టార్స్ 2025 అవార్డుకు ఎంపికైన జగ్గంపేట భాష్యం విద్యార్థులు

ప్రజా భూమి జగ్గంపేట



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే సైనింగ్ స్టార్ 2025 అవార్డుకు జగ్గంపేట భాష్యం స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ తెలియజేశారు. సోమవారం కాకినాడ టిటిడి కళ్యాణ మండపం లో జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు మరియు టీటీడీ పాలకవర్గ మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఎంపికైన వారిలో వాసిరెడ్డి హర్షిని, ఒబిన్నీ చంద్రిక, అబ్బిరెడ్డి లలిత నాగలక్ష్మి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 20 వేల రూపాయలు నగదు, మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు

## గడువు లోగా అర్జీల పరిష్కారం జరగాలికలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



అర్జీదారుల నుండి అందిన అర్జీలపై సత్వరమే స్పందించి నిర్దేశిత గడ వు లోగా పూర్తి నాణ్యత తో పరిష్కార మార్గాలు చూపాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిఆర్ఓ రాజకు మారి, కలెక్టరేట్ పరి పాలనాధికారి కే కాశీ విశ్వేశ్వరరావు, డి ఆర్ డి ఏ, డ్వామా పథక సంచా లకులు జయ చంద్ర గాంధీ మధుసూదన్లు అర్జీదా రుల నుండి 215 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికిరాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వ్యవస్థను ప్రవేశపెట్టిందని ఆ దిశగా అంకితభావం, జవాబు దారితనంతో సేవలందిం చాలని ఆదేశించారు. అర్జీదారులు మండల స్థాయి సమస్యలను మండల స్థాయిలోనే అందించి పరిష్కార మా ర్గాలు పొందాలన్నారు జిల్లాస్థాయి ఫిర్యాదులను జిల్లాస్థాయిలో సమర్పిం చాలన్నారు. పాలనను చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలో కూడా పి జి ఆర్ ఎస్ సేవలను ప్రభు త్వం విస్తరించిందని తెలిపారు. ఆయా స్థాయి ఫిర్యాదులను ఆయా స్థాయిలలోనే సమర్పించి తగు పరిష్కార మార్గాలు కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని ఈ జ్యోతిలక్ష్మి దేవి, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి కి కానుకలుగా కూలర్లు వెండి శంఖం

ప్రజాభూమి,రామచంద్రపురం.





దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామంలో గల శ్రీ భీమేశ్వర స్వామి వారికి కానుకగా కూలర్లు,వెండి శంఖం భక్తులు అందజేశారు. ఈమేరు సోమవారం హైదరాబాద్ కు చెందిన అనుమోలు దేవా ,ఆయన కుటుంబ సభ్యులు స్వామివారికి లక్ష రూపాయలు విలువచేసే 8 కూలర్లు ,చండీ హెూమం పండితులు జుత్తిక చిన్నా ప్రోత్సాహంతో సమర్పించారు. అదేవిధంగా హైదరాబాద్ వాస్తవ్యులు తంగిరాల రవి కిరణ్ ,నాగలక్ష్మి శైలజ దంపతులు శ్రీ స్వామివారికి 328 గ్రాముల తూకం గల వెండి శంఖం కానుకగా అందజేశారు . ఈసందర్భంగా దాతలకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ , అల్లు దుర్గ భవాని అభినందించారు.

## ఆరోగ్య జీవన విధానానికి దోహద పడెది యోగ : కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం




ఆరోగ్యకర జీవన విధానా నికి యోగ దోహదపడు తుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ఈనెల 21వ తేదీ 11వ అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పుర స్కరించుకొని జిల్లాస్థాయిలో స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన వరకు నిర్వహించిన యోగాపై అవగాహన ర్యాలీని సోమ వారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లోని ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధ%శీ% లేకుం డా జీవన శైలిలో భాగంగా రోజువారీగా యోగాసనా లు ఆచరించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది ఆరో గ్యకర సమాజ స్థాపన దిశగా పయనించాలని సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వం భారతీయ వారసత్వ సంపద యోగాను ప్రతి ఒక్కరూ ఆచరించేందుకు మాసో త్సవాలను నిర్వహిస్తోందని, ఈ యొక్క అవగాహన కార్యక్రమాలను సద్వి నియోగం చేసుకుని యోగ అభ్యసన ద్వారా మెరుగైన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్స వం లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో కె మాధవి మాట్లాడుతూ యోగా చరణతో దేహదారుఢ్యం తో పాటుగా మానసిక ఆరోగ్యం సొంతమవు తుందన్నారు. ప్రజలకు యోగాను చేరు చేసేందుకే యోగాంధ్ర కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. యోగాపై విస్తృత అవగాహన పెంపొందించి ప్రజల్లోనికి తీసుకువెళ్లాలన్నారు ప్రజలు కూడా తమ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుని జీవితాంతం అభ్యసిస్తూ మెరుగైన జీవనాన్ని గడపాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మం డల తాసిల్దార్ అశోక్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబ్జి రాజు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆయుష్, వైద్య బ్రహ్మ కుమారిస్, ఓం శాంతి మహిళలు పెద్ద ఎత్తున యోగాపై అవగాహన ర్యాలీలో పాల్గొని నినాదాలతో పుర జనులకు అవగాహన కల్పించారు.

## 11న ఏఐడీఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు పర్యటన విజయవంతం చేయాలి

ప్రజాభూమి,రామచంద్రపురం





ఈనెల 11వ తేదీన అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారని ఆపర్యట విజయవంతం చేయాలని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక (ఉమ్మడి తూర్పుగోదావరి ) జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు కోరారు. ఈమెరకు సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై రామచంద్రపురం పట్టణంలో జరిగే సమావేశంలో నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా , మండల స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

## రజక వీధి విద్యుత్ సమస్య పరిష్కారంతో మంత్రి సుభాష్ కి కృతజ్ఞతలు.

**ప్రజాసమస్యలు సానుకూలంగా ఆలకించి స్పందించిన మంత్రి సుభాష్.**

**నేనున్నానంటూ మంత్రి సుభాష్ భరోసా.**





ప్రజాభూమి,కాజులూరు.

గత వారం రోజులుగా విద్యుత్తు లేని కారణంగా అంధకారంలో కొట్టుమిట్టలాడుతున్న కుయ్యేరు రజక వీధి ప్రజలకు మంత్రి సుభాష్ ఆదేశాలతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించినందుకుగాను ఆ రజక వీధి ప్రజలు సోమవారం మంత్రి సుభాష్ ని నేరుగా రామచంద్రపురంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పూలమాలతో సత్కరించారు. అనంతరం గ్రామంలో ఇటువల జరిగిన పరిణామాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో వివరించారు. దీంతో సానుకూలంగా ఆలకించిన మంత్రి సుభాష్ స్పందిస్తూ సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు నేనున్నానంటూ ఆయన అక్కడికు వచ్చిన వారందరికీ భరోసా ఇచ్చారు. దీంతో వీరంతా మంత్రి సుభాష్ ఇచ్చిన అభయానికి ఉబ్బితబ్బిబ్బైపోయారు. కుయ్యేరు నుండి సోమవారం సుమారు వందమందికి పైగా మహిళల పురుషులు కలిసి వెళ్లి మంత్రి సుభాషిని నేరుగా కలుసుకున్నారు. గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ఆ గృహాలకు విద్యుత్ వెలుగులు నింపిన మంత్రి సుభాష్ ఆదివారం సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించడం తోపాటు వివాదానికి కారణమైన స్థలాన్ని సైతం పరిశీలించిన మంత్రి సుభాష్ రావడం గ్రామంలో రజక వీధి ప్రజలకు తెలియకపోవడం కొంతమేర ఆవేదన చెందారు . కనీసం ఆయన వచ్చినట్లు సమాచారం కూడా స్థానిక నేతలు ఇవ్వకపోవడం మరింత అసహనానికి రజక వీధి ప్రజలు గురయ్యారు. దీంతో విషయం తెలుసుకున్న ప్రజలు సోమ వారం సుమారు వందమంది పైగా వెళ్లి ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ప్రజలు వారం రోజులపాటు గ్రామంలో తమ అనుభవించిన కష్ట నష్టాలను తెలియజేయడంతో పాటు విద్యుత్ సబ్స్టేషన్ వద్ద ఆందోళనకు దిగి వంటావార్పు చేసుకున్న పరిస్థితులు సైతం మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆవేదన వ్యక్తం చేశారు. విషయం అర్థం చేసుకున్న మంత్రి సుభాష్ స్పందిస్తూ ఇకమీదట గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. గత ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన మీ అందరికోసం గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి వారికి అభయం ఇచ్చి నట్లు మంత్రి సుభాష్ని కలిసినవారు తెలియ జేశారు.

## ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధిలో వైభవంగా జిల్లా స్థాయి యోగా ఉత్సవం

**2500 మందితో యోగ సాధనకు వేదికగా మారిన ద్రాక్షారామం.**

**పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు,ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు .**

ప్రజాభూమి,రామచంద్రపురం.





డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో యోగాంధ్ర–2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జిల్లా స్థాయి యోగా మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 2500 మంది పాల్గొని చేసిన యోగ సాధనకు ద్రాక్షారామ వేదికగా మారింది.సాంస్కృతిక వారసత్వం తో విరసిల్లే పవిత్ర క్షేత్రంలో నిర్వహించిన ఈ విశిష్ట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా వచ్చిన 2500 మందికి పైగా యోగా ప్రియులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాల్ని నిర్వహించి ప్రజలకు యోగాపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ద్రాక్షారామంలో ఈయోగా శిబిరాన్ని నిర్వహించారు.తొలుత ద్రాక్షారామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పిఠాపురం శ్రీ పీఠికాపుర యోగా విద్యాపీఠం విద్యార్థులుచే యోగాసనాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాట్రేనికోన మండలం , నల్లూరు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమూహంగా ఏర్పడి వివిధ రకాల ఆసనాలు వేశారు.
అనంతరం ప్రముఖ యోగ గురువులు పి .రామచంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న యోగ ప్రియులచే కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూక్ష్మ, స్థితిలీకరణ వ్యాయా మాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహిం చారు. యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.

### ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలి: మంత్రి సుభాష్.

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదనిదానిని తిరిగి మన జీవితం లోకి తీసుకురావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నా రన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొనేల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారు.
జిల్లా జాయింట్ టి నిషాంతి కలెక్టర్ మాట్లాడుతూ.. యోగాను ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, ప్రతిరోజూ జీవనశైలిలో భాగంగా చేర్చుకోవాలన్నారు. శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేసిన యోగా ఉత్సవం మన సంస్కృతి, ఆరోగ్యం రెండు కలసి పోవడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు.
యోగాంధ్ర–2025 అనేది ఒక చైతన్యాత్మక ఉద్యమం అన్నారు దీని వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం 'ఆరోగ్య ఆంధ్ర' సాకారతని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి రాజకుమారి, రామచంద్రపురం ఆర్డీవో డి .అఖిల, జిఎం ఇండస్ట్రీస్ పి ప్రసాద్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు, యువత, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యువత పరిశ్రమల స్థాపన కై ముందుకు రావాలి.ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త రావాలి

**ఆలోచనతో రండి చేయూతనందిస్తాం.**

**ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి.**

**కోనసీమ స్టార్టప్ సమ్మిట్ సదస్సులో మంత్రి సుభాష్.**

ప్రజాభూమి,రామచంద్రపురం.





యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని, అందుకు అవసరమైన ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సద్విని చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవార రామచంద్రపురంలో గల విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్, పరిశ్రమల స్థాపనపై జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. ఎమ్మెస్ ఎంఈ ల ద్వారా పరిశ్రమలు ప్రారంభించాలనే ఆలోచన ఉండి ఒక్క అడుగు ముందుకు వస్తే పూర్తి సహకారం అందించి పరిశ్రమలు స్థాపించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళ పారిశ్రా మికవేత్తలను ప్రోత్సహిస్తూ ఏడాదికి లక్ష 75 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎలాంటి హామీ లేని రుణాలు లక్ష రూపాయల నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంతో పాటు కోనసీమ జిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు మెండుగా ఉన్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. సీడాప్, ఎమ్మెస్ ఎం ఈ, ఫుడ్ ప్రాసెసింగ్ ల ద్వారా సూచనలు, సలహాలు అందించి, బ్యాంకు రుణ సదుపాయం పొందే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అందజేస్తున్న ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెస్ ఎం ఇ రాష్ట్ర చైర్మన్ శివ శంకర్ మాట్లాడుతూ రానున్న 2030 నాటికి ప్రతి ఇంట్లో పారిశ్రామిక ఉండాలన్నది ప్రభుత్వ ఆశయమన్నారు. యువత వినూత్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నతంగా స్థిర పడేందుకు కృషి చేయాల న్నారు. సాధించగలననే పట్టుదల, ఆసక్తి ఉంటే అనుకున్నది సాధించగలరని ప్రోత్సహించారు. కోనసీమ జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మించాలనే పట్టుదలతో మంత్రి సుభాష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫ్లిప్ కార్ట్ కంపెనీ డైరెక్టర్ డిప్పి వంకాని ( ముంబై) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని, ఇక్కడ తయారుచేసిన ప్రొడక్ట్స్ ఫ్లిప్కార్ట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్లిప్కార్ట్ లో సుమారు 6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, మీరు తయారు చేసిన ప్రోడక్ట్ మీరే స్వయంగా అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలననే తపనతో మంత్రి సుభాష్ తమ ఫ్లిప్కార్ట్ కంపెనీను కోనసీమ సమ్మిట్ కు ఆహ్వానించారని తెలిపారు. అనంతరం కోనసీమ సమ్మిట్ పై రూపొందించిన బ్రోచర్ను మంత్రి సుభాష్, ఎమ్మెస్ ఎంఈ చైర్మన్ శివశంకర్, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్సాహవం తులైన యువకులు మహిళలు సమ సందేహాలను సమావేశంలో ప్రస్తావించగా, సంబంధిత జిల్లా అధికారులు వారి సమస్యలను నివృత్తి చేశారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, మంత్రి తండ్రి సత్యం , పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జోనల్ మేనేజర్ మారుతి, సీడప్ జేడియం కిరణ్, పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ, చేనేత మరియు జౌళి శాఖ ఏ డి పెద్దిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ, మత్స్యశాఖ ఏడి కృష్ణ, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికా రులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ప్రసంగి ఆదినారాయణ, చిక్కాల దొరబాబు, అధికా రులు, కూటమినాయకులు,యువతీయువకులు హాజరయ్యారు.

## హసన్ బాధ లో సర్పంచ్ ఆద్వర్యంలో గర్భిణీస్త్రీలకు సీమంతాలు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



వికసిత భారత దేశపు అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరములు కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు సోమవారం గ్రామ ఉప సర్పంచ్ నీలం గంగాభవాని, జెడ్పీపి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుందరి, స్కూల్ విద్యా కమిటీ వైస్ చైర్మన్ కర్రి వీర సత్యవేణి తదితరులు వారిని సౌభాగ్య వస్తువులతో సత్కరించి సీమంతం చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి,నారీ శక్తికి కొత్త ఉత్సాహాన్నిస్తూ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని,గర్భిణీ స్త్రీలకు,పాలిచ్చు తల్లులకు ఎన్నో కోట్లు వెచ్చించి అంగన్వాడి ద్వారా పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా ప్రసూతి స్త్రీలకు వేతనంతో కూడిన సెలవలు 12 వారాలు నుండి 26 వారాలకు పెంచారని బిజేపి నాయకులు సర్పంచ్ సతీష్ రావు పేర్కొన్నారు.మోడీ 11 సంవత్సరముల సుపరిపాలనలో భారత దేశ ఆర్థిక వ్యవస్థను బలపరచి ప్రపంచంలో నాల్గవ స్థానంలో నిలబెట్టారని, రైతు భరోసాకి అనేక పథకాలు అందించారని,ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తానికి గుణపాఠం చెప్పి మన భారత దేశపు త్రిదళ సైన్యాన్ని మరింత ప్రతిష్ట పరిచారని ఈ సందర్భంగా మోడీని సర్పంచ్ ఈసంధర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అనేకమంది, మహిళలు గ్రామస్థులు చోడిశెట్టి బాబులు, పులిదిండి శ్రీను, డ్రాయింగ్ మాస్టర్, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలి

ప్రజాభూమి అమలాపురం



ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాలని అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి నాయకులు కుంచే రమణారావు సంబంధిత అధికారులను డిమాండ్ చేసారు. అమలాపురం మున్సిపాలిటీ లో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకై గత 15 రోజులుగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సురక్షిత తాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తమయ్యిందన్నారు.మున్సిపల్ చెరువులోని నీరు పసుపు పచ్చ రంగులోకి మారిందని అరకొరగా ఉన్న మున్సిపల్ సిబ్బంది ఆ నీటిని శుద్ధి చేయకుండా నేరుగా కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారన్నారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని రమణారావు ఆవేదన వ్యక్తం చేశారు.కమీషన్లు వచ్చే పనుల మీదే కూటమి నేతలు దృష్టి పెడుతున్నారు తప్ప ప్రజల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకుని పట్టణ ప్రజలకు మంచినీటిని అందించాలని రమణారావు కోరారు.అలాగే ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామం లో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వేసవి తాగునీటి కష్టాలను సంబంధిత అధికారులు దృష్టిలో పెట్టుకుని ఆ గ్రామంలో తాగునీటి సమస్య తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. పంటకాలువల లోకి అమర్చిన పాయఖానా పైపులు తొలగించాలని రమణారావు విజ్ఞప్తి చేశారు.

## యోగ ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం
### పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్




ప్రజాభూమి పోరుమామిళ్ల :

యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2005 ప్రచారంలో భాగంగా పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ రెడ్డి సిబ్బంది పోరుమామిళ్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక, శారీరక రుగ్మతులను పోగొట్టుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి
### ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం



ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా,ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని,ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి అంటూ తల్లిదండ్రులతో ప్రధానోపా ధ్యాయురాలు అరుణ అన్నారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో ఉపాధ్యా య బృందం సోమవారం కామసముద్రం,అంకాలమ్మ గూడూరు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ అంకాలమ్మ గూడూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించండి పిల్లల భవిష్యత్ కి మేము భరోసా ఇస్తామని విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతూ. పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, విద్యార్థుల పట్ల శ్రద్ధ, సదుపాయాలను తల్లిదండ్రు లకు, గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించిం దన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం శ్రీదేవి, రాజమోహన్ రెడ్డి, మల్లేష్, ద్వారక నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీలో పులివెందుల లెజెండ్ టీం విన్నర్స్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న వైయస్ అభిషేక్ రెడ్డి స్మారక క్రికెట్ పోటీలలో నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలలో పులివెందుల లెజెండ్ టీం విన్నర్స్ గా నిలిచింది, రన్నర్స్ గా వంశీ టీం నిలిచింది, గెలిచిన వారికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహ ర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి లు బహుమతులు అందజేశారు. గెలిచిన వారికి మొదటి బహుమతికి వేల్పుల రాము 60 వేల రూపాయలు, రన్నర్ డివి శశికాంత్ రెడ్డి 30 వేల రూపాయలు, మూడో బహుమతి పదివేల రూపాయలు పార్నపల్లి కిషోర్, నాలుగో బహుమతి 5000 రూపాయలు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్30 వేల రూపాయలు, కౌన్సిలర్ కోడి రమణ 30000 రూపాయలు గ్రౌండ్ మెయింటెనెన్స్ అందజేసినట్టు క్రికెట్ టోర్నీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు సాధ్యమే అన్నారు.

## రామాంజనేయులు కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఫారెస్ట్ వైద్య అధికారి రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల



ఆదివారం గుండెపోటుతో మరణించిన ఫారెస్ట్ బీట్ అధికారి రామాంజినేయులు సతీమణి శ్రీమతి రామసుబ్బమ్మ అంత్యక్రియల ఖర్చుకు సోమవారం పోరుమామిళ్ళ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి తన సిబ్బందితో కలిసి ప్రభుత్వం నుంచి ఇచ్చే ఆర్థిక సహాయం 25 వేలు రూపాయలు అందచేశారు. ప్రభుత్వం నుంచి రావలసినవి కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ తో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రామాంజనేయులు కుటుంబానికి రావాల్సిన అన్ని ప్రభుత్వ బెనిఫిట్స్ తొందరలో ఇప్పిస్తామని కుటుంబానికి డిపార్ట్మెంట్ పరంగా అండగా ఉంటామని రేంజ్ అధికారి రఘునాథ్ రెడ్డి తేలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి రమణ, బీట్ అధికారులు కరుణాకర్, కిషోర్, వెంకటేష్, హసన్ భాష,మల్లికార్జునుడు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం పురస్కరించుకొని పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్నసరస్వతి విద్యా మందిరంలో హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ పటాభిషేకం ను స్మరించుకుంటూ ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజ ఆవిష్కరణ అనంతరం పటాభిషేక ఘట్టాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు, సంస్కృత శ్లోకాల పారాయణం, దేశభక్తి నినాదాలు చోటు చేసుకున్నా యి. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయవాద పరిషత్తు ఉపాధ్యక్షులు సుబ్బరాజు గుప్తా మాట్లాడుతూ "ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ పరిర క్షకుడిగా మాత్రమే కాదు, పరిపూర్ణ పాలకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని" అన్నారు. ఛత్ర పతి శివాజీ మహారాజ్ జీవితం, ధైర్యం, పరాక్రమం, హిందూ స్వభిమానాన్ని కాపాడిన తీరుపై ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలోరాష్ట్రీయస్వయం సేవక్ చెందిన నాయకులు, కార్యకర్తలు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, యువత విస్తృతంగా పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు నలుగురు విద్యార్థులు అస్వస్థత

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పట్టణంలోని మోతుకుపల్లి సమీపంలో టెంకాయ చెట్టుపై పిడుగు పడటంతో చెట్టు సమీపంలో ఆడుకుంటున్న నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తీసుకుని వచ్చి వైద్య సేవలను అందించారు. వివరాల మేరకు సెలవులు కావడంతో మోతుకుపల్లికి చెందిన రాకేష్, వంశీ, తరుణ్, ప్రణీత్ లు కలిసి ఆడుకుంటున్నారు. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు రావడంతో పాటు పిడుగు పడింది. దీనివల్ల వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే బంధువులు వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ప్రమాదం ఏమీ లేదని తెలిపి, వారికి ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సేవలను అందిస్తున్నారు.

## ఉద్యమాల రథసారధి ఎస్టీయు: ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం

### ఎస్టీయు రాష్ట్రనాయకులు పి.రమణారెడ్డి, యు.సుబ్రమణ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల:





ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించిన ఘనచరిత్ర ఎస్టీయు సొంతమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన ఎస్టీయు 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎస్టీయు జెండా ఆవిష్కరణ గావించడం జరిగినది. తదనంతరం ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు స్వర్గీయ వీణా విజయరామరాజు,మగ్ధూం మొహియుద్దీన్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనం తరం జరిగిన సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సుబ్రమణ్యంలు మాట్లాడుతూ, స్వాతం త్ర్యానికి పూర్వమే విద్యారంగం, ఉపాధ్యాయుల పట్ల ఆనాటి ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అని తెలిపారు. ఎన్నో చారిత్రక ఉద్యమాలకు సారథ్యం వహించి, ముందుండి నడిపించిన సంఘమనీ, ఉపాధ్యా య లోకం ప్రస్తుతం పొందుతున్న సౌలభ్యాల సాధనలో ఎస్టీయు చేసిన కృషి ఎంతైనా కొనియాడదగినదన్నారు. రీగ్రూపింగ్ పేస్కేల్స్, ఇంక్రిమెంట్లు, డి.ఎ,హెచ్ఆర్ఎ, ఎఎయస్, పదోన్నతుల సాధనలో ఎస్టీయు ముందుండి నడిపిన పోరాటాలతోనే సాధ్యమైం దన్నారు. పాలకులెవరైనా ,ప్రభుత్వాలేవైనా ఉద్యోగ, ఉపాధ్యా యులు, ప్రభుత్వవిద్యారంగం పట్ల సరియైన ధోరణి ప్రదర్శించ డంలేదన్నారు. సిపియస్ రద్దు,117 జివో రద్దుతో పాటు,ఐఆర్ ప్రకటన,పీఆర్సీ ఏర్పాటు, సకాలంలో డిఎలు మంజూరు చేయడం,గత పీఆర్సీ మరియు డిఎ బకాయిలు చెల్లించడంలాంటి విషయాలలో నిర్లక్ష్య, నిరంకుశధోరణితో ముందుకెళ్లడం సరికాదన్నారు. ఆర్థిక పరమైన అంశాలకు ఏమాత్రం సంబంధం లేని బదిలీల విషయంలో కూడా మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీల విషయంలో సాక్షాత్తు విద్యాశాఖ కార్యదర్శి సంఘాలతో చర్చలు జరిపే సమయంలో ఎస్జీటీ ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి,ఇపుడు మాట మార్చి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించేలా అధికారులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి తేవడం సమంజసంగా లేదన్నారు. వేలాదిమంది అభిమతానికి అనుగుణంగా మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలీ జరిపేలా విద్యాశాఖమంత్రి లోకేష్ చొరవ చూపాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర విద్యాభవన్ ముట్టడి తప్పదన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలరాజు,వాకా చంద్రశేఖర్,నారాయణరెడ్డి,రామక్రిష్ణారెడ్డి,జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి,గురయ్య,శ్రీనివాసులుమండల ప్రధానబాధ్యులు రవీంద్రబాబు, పుల్లయ్య, వెంకటరెడ్డి, సిద్దారెడ్డి, జయరామిరెడ్డి, నారాయణ ,భాష,వెంకటసుబ్బయ్య ,రమణారెడ్డి, దేవరాజు, బాలవెంకటరెడ్డి, జనార్ధన్ రెడ్డి,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షుడు రఘునాథ రెడ్డికి పీ హెచ్ డి డాక్టరేట్ ప్రదానం

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కడపజిల్లా పులివెందులకు చెందిన ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డికి అనంతపురం శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం పీహెచ్డీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కడప జిల్లాలోని దివ్యాంగుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, సోషియల్ ఎక్స్ క్లూజివ్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ డిపార్ట్మెంట్ రీసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి పర్యవేక్షణలో వికలాంగుల స్థితిగతులపై పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు ఆయనకు శ్రీకృష్ణదే వ రాయ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడు తూ, గత మూడుదశాబ్దాలుగా వికలాంగుల సంక్షేమంకోసం కృషి చేస్తున్న తాను,పులివెందుల నియోజకవర్గంలోని దివ్యాంగుల సామాజిక, ఆర్థిక స్థితిగతులుఅనే అంశంపై శ్రీకృష్ణదేవరాయ యూని వర్సిటీలోనే, ఎంఫిల్ కోర్సు పూర్తిచేశానని, తదనం తరం కడపజిల్లా దివ్యాంగుల స్థితిగతులపై పీహెచ్డీ కోర్సు కోసం ఏడు సంవత్సరాల పాటు పరిశోధన కొనసాగించి రీసెర్చ్ పేపర్ సబ్మిట్ చేయడం ద్వారా యూనివర్సిటీ పీహెచ్డీ అవార్డు నోటిపై చేయడం జరిగిందని ఆయన అన్నారు. యూనివర్సిటీ స్నాతకోత్సవ సందర్భంగా రాష్ట్రగవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందజేస్తారని, తన పరిశో ధన ద్వారా దివ్యాంగుల ఆర్థిక, సామాజిక స్థితిగ తులలో సమూలమార్పులు చేసి, వారిజీవితాల్లో వెలుగులు ప్రసాదించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు తగినచర్యలు తీసుకుంటే,తన సుదీర్ఘ పరిశోధ నకు, కష్టానికి, తగిన ప్రతిఫలం లభించినట్లని ఆయన పేర్కొన్నారు. తన పరిశోధనకు సంపూర్ణ సహాయసహకారాలు అందజేసిన ప్రొఫెసర్ వెంకట రెడ్డి,డిపార్ట్మెంట్ డైరెక్టర్ తదితరులకు ధన్యవాదా లు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వికలాం గుల నేత రఘునాథరెడ్డికి డాక్టరేట్ లభించడం పట్ల దివ్యాంగులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో అరాచకపు పాలన కొనసాగుతుంది :ఏ పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండదు

### రాష్ట్రంలో లోకేష్ రాజ్యాంగం నడుస్తోంది సంవత్సరం కాలం అయిన ఇచ్చిన హామీలు అమలు ఎక్కడ
### మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




రాష్ట్రంలో అరాచకపు పాలన కొనసాగుతుందని, ఏ పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండదని, పగలు కొన్ని రోజులు చీకటి కొన్ని రోజులు ఉంటాయని, ఇచ్చిన హామీలు సంవత్సరం అయినా కూడా నెరవేర్చని కూటమి ప్రభుత్వమే, రాష్ట్రంలో మంత్రి లోకేష్ రాజ్యాంగం నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన పులివెందుల సబ్ జైల్లో ఉన్న వైకాపా నాయకుల ను కలిసి వారిని పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమం త్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూటమి నాయకులు ఎల్లో తోరణాలు కట్టడం చాలా దారు ణం అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు తోరణాలు కట్టారని వైకాపా నాయకులు డిఎస్పీ, కమిషనర్లకు వినతి పత్రాలు కూడా అందజేయడం జరిగిందన్నారు. అయినా కూడా వారు పట్టించుకు నే పాపానపోలేదన్నారు. అధికారం శాశ్వతం కాదని అధికారులు గుర్తుపెట్టుకుని పనిచేయాలన్నారు. వైకాపా నాయకులను ఇబ్బంది పెట్టిన ఏ నాయకు ని, ఏ అధికారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. బ్యానర్లు, తోరణాలు తొలగిస్తే దానికి సంబంధించి న కేసు పెట్టకుండా 307 కేసు పెట్టడం మరి దారుణమన్నా రు. ఇలా ఒకదాని మీద ఒకటి కేసులు పెట్టి వచ్చే ఎన్నికలలో వారిని అరెస్టు చేసేందుకు ఇప్పటినుండే అధికారులు పన్నాగాలు పడుతున్నారన్నారు. రాష్ట్రమంతా అల్లకోలంగా కూటమి ప్రభుత్వంలో మారిందన్నారు. ఎక్కడ చూసినా ఇసుక ,మట్టి , గంజాయి, ఎర్రచందనం మాఫియా పేట్రేగిపోతున్నారన్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగాపనిచేసి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలలో కక్ష సాధింపు జగన్మోహన్ రెడ్డి చేసి ఉంటే ఎవరు ఉండేవారు కాదన్నారు. గతంలో బీటెక్ రవి, తాడపత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి లు జగన్ మోహన్ రెడ్డి అనుకుంటే మేము ఒక క్షణం కూడా ఉండే వారం కాదని అనడం కూడా జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యాచరణ ప్రణాళిక అమలుకు అడుగులు మంత్రి నిమ్మల, మంత్రి దుర్గేష్

### సీఎం చంద్రబాబునాయుడుతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
### సీఎం ప్రత్యేక చొరవ, ఆదరణ వల్ల పర్యాటక రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉందన్న మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం, దిశా నిర్దేశం లో శాసన సభ్యులకు ప్రతి నియోజక వర్గ స్థాయిలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, తగిన మానవ వనరులు అందుబాటులోకి తీసుకుని రావడం, అందులో మమ్మల్ని భాగస్వామ్యం చేయడం అభినందనీయం , స్ఫూర్తి దాయకం అని జిల్లా ఇంచార్జ్ , జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామా నాయుడు, జిల్లా మంత్రి , రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ లు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి నిర్వహించిన డివి ఏపీ కార్యక్రమాన్ని లాంఛనంగా 175 నియోజక వర్గాల పరిధిలో ప్రారంభించి అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, మేధావి వర్గం తో సీఎం ముఖా ముఖి సంబంధించి, వారి ఆలోచనలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, నన్నయ్య యూనివర్సిటీ వీసీ డా ఎస్ ప్రసన్న శ్రీ, తదీతరులు పాల్గొన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రూరల్ సివిఏపి కార్యాలయం నుంచి పాల్గొని, ముఖ్యమంత్రి ఆలోచనలు, యువతకు ప్రోత్సాహం, నైపుణ్య పెంపు వ్యవస్థ పై కృతజ్ఞతలను తెలిపారు..పి.4 ద్వారా నలుగురు పేద కుటుంబాలు చెందిన విద్యార్థుల చదువులు చెప్పించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ నుంచి స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్యాల సాధనలో భాగంగా ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తూర్పుగోదావరి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నియోజకవర్గ, మండల విజన్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తామని జిల్లా ఇంచార్జీ మంత్రి నిమ్మల రామా నాయుడు, మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యాచరణ ప్రణాళికపై సీఎం చంద్రబాబునాయుడుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి కందుల దుర్గేష్ పలు అంశాలను వివరించారు. తూర్పుగోదావరి జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యత అంశాలను ప్రాతిపదికగా తీసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తామని సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడుతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా క్షేత్రస్థాయి నుండి కార్యాచరణ ప్రణాళికలు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలు చేయాలన్న సీఎం సూచనలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమమని మంత్రి అభివర్ణించారు. తూర్పుగోదావరి జిల్లాలో పరిశ్రమలు, వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా రంగాలు ప్రధానమైనవని, ప్రత్యేకించి నిడదవోలు నియోజకవర్గం పూర్తి వ్యవసాయాధారిత ప్రాంతమని సీఎం కు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయో గుర్తించి తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. తమ దృష్టికి రాగానే సంబంధిత సమస్యలు పరిష్కరించి జిల్లా అభివృద్ధికి దోహదపడాలని సీఎం చంద్రబాబు నాయుడును మంత్రి దుర్గేష్ కోరారు. యువత,, ఔత్సాహిక పారిశ్రామికి వేత్తలు విద్యార్థుల ద్వారా ప్రతిపాదించే నూతన ఆవిష్కరణలకు ఆర్థిక, సాంకేతిక చేయూతనిచ్చే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ జిల్లాలో ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఇది ఏపీ యువతకు వరం అని మంత్రి దుర్గేష్ తెలిపారు. అదేవిధంగా రాజానగరంలో 300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలం అందుబాటులో ఉందన్నారు. సీఎం ప్రత్యేక చొరవ, ఆదరణ వల్ల రాష్ట్రంలో, జిల్లాల్లో పర్యాటక రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేసేందుకు అవకాశముందన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పునరుద్ధరణ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జిల్లాలో ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో రకమైన సమస్య ఉంటుందని అన్నారు. వాటన్నింటిని వెలికి తీయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రాంతీయ స్థాయిలో స్వర్ణఆంధ్ర లక్ష్యాల (నీటి భద్రత, పేదరికం తగ్గింపు, నైపుణ్యాభివృద్ధి వంటివి) అమలును పర్యవేక్షించడానికి ప్రతి జిల్లాలో జిల్లా విజనరీ కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల స్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని ఈ రోజు నుంచి కార్యకలపాలను ప్రారంభించినట్లు తెలిపారు. కోసం సిబ్బందిలో గ్రామ వార్డు సచివాలయాల నుండి నియామకాలు వి ఆర్ ఓ లు, ప్రణాళిక కార్యదర్శులు, సర్వే సహాయకులు నియమించినట్లు తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామా నాయుడు, జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్. ప్రసన్న శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఆంధ్రాపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన సబ్ కలెక్టర్

ప్రజాభూమి.మార్కాపురం




మార్కాపురంలో యోగాంధ్ర పై అవగాహన ర్యాలీని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం నుండి కోర్టు సెంటర్ వరకు ఇంచార్జ్ ఎంపీడీవో భాగ్యవతి నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. కోర్టు సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిరంజీవిఅధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు సమ్మర్ క్యాంప్ జీవిత పాఠాలు సమాప్తం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని స్థానిక అమ్మవారి శాలనందు మే 25 వ తేదిన శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆర్థిక సహకారంతో యోగ గురుదేవులు వెంకటేశ్వర్లు చే ప్రారంభమైన వేసవి సెలవుల జీవిత పాఠాలు సోమవారం సాయంత్రంతో ముగిసాయి. ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, ప్రముఖ కవి అన్నపరెడ్డి వీరారెడ్డి, డి ఆర్ యు సి సి మెంబర్ ఆర్కేజె నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వేసవి సెలవులలో చిన్నారులకు యోగ మరియు సంస్కారం, విద్యను ఎలా అభ్యసించాలి, సమాజంపై ఎలా అవగాహన కలిగి ఉండాలి, నడక నడత ఎలా నేర్చుకోవాలి అనే అంశాలపై సుమారు 15 రోజులపాటు చిన్నారులకు వెంకటేశ్వర్లు గురూజీ సంబోధించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులకు మంచి కార్యక్రమం నిర్వహించారని, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని వెంకటేశ్వర్లు గురూజీని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల నడవడికను గమనించాలని, కేవలం చదువు పైనే కాకుండా వారిని అర్థం చేసుకొని అర్థమయ్యే విధంగా విద్యార్థులకు వివరించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం చిన్నారులకు చిరు బహుమతిగా అన్నపురెడ్డి వీరారెడ్డి విద్యార్థులకు భగవద్గీతను బహుమతులుగా అందించారు. అదేవిధంగా ముఖ్య అతిథులను గురూజీ దుశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా తనయుడు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం గిద్దలూరు మండలం కె.యస్.పల్లె గ్రామంలో బొడ్డుచెర్ల ఉమామహేశ్వరరావు ,సావిత్రి కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరు అయి నూతన వధూవరులు అయిన మంజునాద్, శైలజ ను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి షైనింగ్ స్టార్ అవార్డుకు భువన విద్యా శ్రీ ఎంపిక

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లాలో ప్రతిభ గల విద్యార్థులకు పురస్కారాలివ్వడానికి నిర్వహించిన "షైనింగ్ స్టార్ అవార్డుల ప్రదానోత్సవం"లో జీలుగుమిల్లి మండలం స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థినీ సిహెచ్. భువన విద్యా శ్రీ జిల్లా స్థాయిలో ఎంపికై విశిష్ట గౌరవాన్ని సొంతం చేసుకుంది. విద్యా రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థుల్ని గుర్తించి ప్రోత్సహించేందుకు ఇచ్చే ఈ అవార్డు ద్వారా ఆమెకు కలెక్టర్ చేతుల మీదగా సర్టిఫికెట్, మెడల్ ?20,000 నగదు బహుమతి అందజేశారు.ఈ పురస్కారం అందుకున్న సందర్భంలో భువన విద్యా శ్రీ ను స్కూల్ ప్రిన్సిపాల్ అమల కుమారి , ఉపాధ్యాయ వర్గం మరియు సిబ్బంది హర్షాతిరేకాలతో అభినందించారు. భువన విద్యా శ్రీ ఎంతో కృషి, నిబద్ధతతో చదువు పట్ల ఆసక్తి చూపడంతో పాటు స్కూల్ గౌరవాన్ని రాష్ట్ర స్థాయిలో చాటిందని వారు ప్రశంసించారు. ఇది మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఏలూరులోని సి ఆర్ ఆర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది.

## బలిజ కాపు ఒంటరి తెగల ను బీ.సీలలోచేర్చాలని చిత్తూరునుండిఅమరావతికిపాదయాత్ర:సానాప్రసాద్!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, నేంద్రగుంట వద్ద ఆంధ్రప్రదేశ్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సానా ప్రసాద్ చిత్తూరు నుండి అమరావతికి బయలుదేరు సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా సానా ప్రసాద్ మాట్లాడుతు బలిజ,కాపు,ఒంటరి తెగలను బీసీలలో చేర్చాలని చిత్తూరు నుండి అమరావతికిపాదయాత్రగా వెళ్లి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి వినతి పత్రంసమర్పించుటకుపాదయాత్రగాబయలుదేరుతున్నానని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ తలారి బాల శంకర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సానా ప్రసాదను శాలువ కప్పిసన్మానించారు.

## ఎంపీడీవో ఆఫీసులో నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని.!.

ప్రజాభూమి, చంద్రగిరి:



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ సచివాలయంలో పర్సనల్ విధానంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ పై సోమవారం మధ్యాహ్నం ప్రారంభించారు.ఇందులో స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టాల్సిన యాక్షన్ ప్లాన్ గురించి ఎమ్మెల్యేకి, నియోజకవర్గ స్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారాముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులు గురించి ఎమ్మెల్యేలకు ,అధికారులకు సీఎంతెలియజేశారు .రాష్ట్రంలో అత్యాధునిక విధానాన్ని పి4 ను ప్రవేశ పట్టడం చాలా సంతోషం అని ఎమ్మెల్యే పులివర్తి నానితెలిపారు.పి4 విధానంలో కొన్ని కుటుంబాలకు నిరుద్యోగ యువతకుపులివర్తి నాని చేయుత ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ రామ్ మోహన్, చంద్రగిరి తహసీల్దార్ శివరామ సుబ్బయ్య,ఎంపీడీవో శేఖర్,తో పాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎంపీడీవో లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

-కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి
-పెంచిన పని గంటలు తగ్గించాలి
-సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, స్వంత గనులు కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సిఐటియూ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టి, అంబేద్కర్ సర్కిల్ లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ప్రాణాలు బలిదానం ఫలితంగా వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసి దోపిడిదార్లు కు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్లుగా కార్మికులు పోరాటం చేస్తుంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రం లో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా చర్యలు తీసుకోవడం తగదన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు . పవన్ కళ్యాణ్ లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనివ్వమని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మాట్లాడకపోవడం వారి తీరుకు నిదర్శనమన్నారు. 35 ఏళ్ల నుంచి విశాఖ ఉక్కు కర్మాగారంలో 13 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు కోర్, నాన్ కోర్ 5 విభాగాల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారని, . వారికి వేతనాలు అరకొరగానే దక్కుతున్నాయన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు రిటైరైన తర్వాత కొత్తగా రిక్రూట్ మెంట్ జరగడం లేదని, దీనివల్ల కాంట్రాక్టు కార్మికులపై పనిభారం పెరిగిందన్నారు. దీన్ని ప్రశ్నిస్తే యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను వేధిస్తూ ఇష్టానుసారంగా తొలగించడంతో మిగతా కార్మికులు సమ్మె చేశారని, దీంతో కక్షగట్టిన యాజమాన్యం 5,541 నుండి కాంట్రాక్టు కార్మికులను నిర్దాక్షిణ్యంగా తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కనీసం నోటీసులు, ముందస్తు సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. కార్మిక చట్టాలను, రాజ్యాంగ హక్కులను విస్మరించి తొలగించిన కా కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. స్వంత గనులు కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏ పోరాటంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నామో అదే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించి కాపాడుకుంటామన్నారు. దీంతో కేంద్ర అడుగుజాడల్లో నడుస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని నినదించారు. ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయని పక్షంలో కార్మికుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ వి.ఆర్. రాము, పరిగి మండలం కన్వీనర్ శివకుమార్, సిఐటియు నాయకులు నందీశ్వర, బైలప్ప, మారుతి రెడ్డి, రవిచంద్ర రెడ్డి, రామకృష్ణ, చలపతి, రమేష్ బాబు, ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఆంజనేయులు, గోపాలప్ప, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, నరసింహమూర్తి, ఆర్ ఎల్ ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, లక్ష్మీకాంతం, హిందూపురం మున్సిపల్ యూనియన్ కోశాధికారి ఆనంద్ పాల్గొన్నారు.

## నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

-పైప్ లైన్ ఏర్పాటు పనుల ప్రారంభంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ వ్యాప్తంగా అంతర్గత పైప్ లైన్ లను ఏర్పాటు చేసి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 14వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.25 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను గతంలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ.194 కోట్లతో ప్రత్యేక పైపు లైన్ ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా నీటిని తీసుకు రావడం జరిగిందని, అయితే పట్టణంలో పలు వార్డుల్లో పూర్తి స్థాయిలో పైప్ లైన్ లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లు లేక పోవడంతో పట్టణ ప్రజలకు పూర్తి స్థాయిలో నీటిని అందించ లేక పోతున్నామన్నారు. ఈ విషయాన్ని బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ముఖ్యమంత్రితో చర్చించి రూ.136 కోట్లు మంజూరు చేయించారన్నారు. ఆ నిధులతో తొలి విడతలో రూ. 25కోట్లతో పైప్ లైన్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిన పనులను ప్రారంభించి పట్టణంలో నెలకొన్న నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు నాగరాజు, నాయకులు చలపతి, లింగారెడ్డి, కా లువ రఘు, రాజేష్, బసప్ప, ఎఈ జనార్ధన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 35 వినతులు. :కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి,తిరుపతి




తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 35 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా ముగ్గురు తమ సమస్యలు తెలుపగా, 32 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ అనిల్ కుమార్ కోరారు. సప్తగిరినగర్ నందు రోడ్లు సరిగా లేవని, ఎలుకలు గుంతలు లోడేస్తున్నాయి అరికట్టాలని, సుందరయ్య నగర్ స్మశానం దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, బృందావన్ నగర్ కు సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, గొల్లవాని గుంట రోడ్డు, తిమ్మినాయుడు పాలెం రోడ్డులో టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, కొత్తపల్లి కన్నారెడ్డి కాలనిలో మాస్టర్ ప్లాన్ రోడ్డు వేశారని ఇంట్లోకి దారి లేకుండా డ్రైన్ నిర్మించారు పరిష్కరించాలని, విద్యాపీఠం వద్ద పెద్ద కాలువలో స్విమ్స్ వ్యర్థాలు వస్తున్నాయి శుభ్రం చేయాలని, సినిమా థియేటర్ నందు పార్కింగ్ ఫీజు ఎక్కువగా ఉంది అరికట్టాలని, సంజీవయ్య నగర్ నందు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, జీవకోన అంబేద్కర్ కాలని లో తెలుగుగంగ నీరు సక్రమంగా సరఫరా చేయాలని, టిటిడి పరిపాలనా భవనం పక్కన కాలువపై నిర్మాణం పూర్తి చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డీసీపీ మహాపాత్ర, దేవి కుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, ఉన్నారు.

## ప్రతిభకు పట్టం కట్టేలా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ : జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్

**సమాజానికి ఆదర్శంగా ఉండేలా విద్యార్థులు ఎదగాలి :**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**

ప్రజా భూమి,తిరుపతి



ప్రతిభకు పట్టం కట్టేలా, విద్యార్థులను ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని రెవెన్యు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియం నందు జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధర్వంలో 2024-25 సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, చంద్రగిరి, తిరుపతి, సత్యవేడు ఎంఎల్ఏ లు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, కోనేటి ఆదిమూలం, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, హస్త కళా కార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ , యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్.సి. ముని కృష్ణలతో కలసి ముఖ్య అతిథిగా రెవెన్యు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు మాట్లాడుతూ.. ప్రతిభకు పట్టం కట్టేలా, విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేలా విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన వారికి షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. పేదరికం వలన విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో విలువలతో కూడిన విద్య ను తీసుకువచ్చేలా విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కేజీ నుంచి పిజి వరకు విద్యా వ్యవస్థలో ప్రక్షాళన చేసే దిశగా ప్రణాలికా బద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ బడులలో విద్యా శాతం పెంచే దిశగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వడం జరుగుతోందని ప్రభుత్వం ఇచ్చే ఈ ప్రోత్సాహకాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్ అవార్డ్ లు ఇచ్చే ఒక మంచి కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా నేడు 2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది10 వ తరగతి, 40 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థుల కు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ తో పాటు రూ.20 వేల నగదు, మెడల్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బడుల్లో అత్యంత ప్రతిభ కనబరచిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన పిల్లలందరికీ ఈరోజు మండలాల వారీగా విద్యా శాఖా వారి ఆద్వర్యం లో షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ బడులలో పిల్లలు చదువుకొని అక్కడున్నటువంటి సదుపాయాలను వాడుకొని మంచి మార్కులు సాధించి అవార్డులు తీసుకోవడం అందరికీ ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. తద్వారా రాబోయే విద్యా సంవత్సరాలలో అందరు విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధిలోకి రావాలని తెలిపారు. విద్యార్థులందరూ హార్డ్ వర్క్ నుండి స్మార్ట్ వర్క్ మీద దృష్టి పెట్టాలని అన్నారు. భోదనలో నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ అని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని , చదువు అనేది విద్యార్థులకు భారం కాకూడదని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఎటువంటి ఒత్తిడికి గురి చేయకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల ఆశయం అనేది దీర్ఘకాలిక లక్ష్యంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో తాము అనుకున్న ఆశయం వైపు అడుగులు వేయాలన్నారు. విద్యార్థులు టెక్నాలజీ అందిపుచ్చుకుని నైపున్యాభివృద్ధిగా దిశగా అడుగులు వేయాలన్నారు. సోషల్ మీడియా వలన చెడుతో పాటు మంచి కూడా ఉంటుందని అవసరానికి అనుగుణంగా సోషల్ మీడియాను మంచికి, విజ్ఞాన్నాన్ని పెంపొందించుకునేం దుకు వాడుకోవాలని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువవుతున్న తరుణంలో సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపున్యాభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉద్యోగ అవకాశాలు రావడానికి సులభం అవుతుందని తెలిపారు. అనంతరం 2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది 10 వ తరగతి, 40 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ తో పాటు రూ.20 వేల నగదు మెడల్స్ ను ఇన్చార్జి మంత్రి కలెక్టర్, ఎంఎల్ఏ తదితరులతో కలిసి అందచేశారు ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. కె.వి.ఎన్ కుమార్, సర్వ శిక్ష అభియాన్ సి.ఎం.ఓ. సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677